**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 01-05-2025 | సంపుటి : 11 | సంచిక : 100 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి.. ఏడుగురు మృతి..






విశాఖపట్నం: సింహాచలంలో ఘోర ప్రమాదంజరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటు చేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న రిస్క్యూ సిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కాగా, మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు.సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో భారీ గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ డెవలప్‌మెంట్ చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. దీనిని అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ప్రస్తుతం హోంమంత్రి, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి అనగాని..సింహాచలంలో గోడకూలిన ఘటనపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు గోడ కూలి ఏడుగురు భక్తులు చనిపోవడం, పలువురు గాయపడడం తీవ్రంగా బాధించిందన్నారు. గోడ కూలిన ప్రాంతంలో సహాయక చర్యలను మంత్రులు, అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నామని, చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. భక్తులు భయపడాల్సిన అవసరం లేదని, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పెద్ద ఎత్తున సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయన్నారు.సింహాచలంలో గోడకూలిన ఘటన స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్నామని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలిందన్నారు. ఎన్టీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ శాఖ సిబ్బంది నేతృత్వంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని హోం మంత్రి తెలిపారు.

## సింహాచలం ఘటనపై సీఎం, డిప్యూటీ సీఎంగ్భ్రాంతి..

అమరావతి: శ్రీ వరాహ లక్ష్మీన రసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి 8 మంది భక్తులు మృతి చెందడం తనను కలచివే సిందని సీఎం చంద్రబాబు అన్నారు . భారీ వర్షాల కారణంగా గోడ కూలడంతో జరిగిన ఈ విశాఖ: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీన రసింహ స్వామి చందనోత్సవం ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టికెట్ల కోసం వేచి ఉన్న భక్తులపై గోడ కూలి 8 మంది మృతిచెం దడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల కుటు ంబాలకు ప్రగాఢ సానుభూతి తెలి యుజేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. భారీ వర్షాల (ఖీజీతిని) కారణంగా ప్రమాదం జరిగిందని, పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు వెల్లడించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించి నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నానని సీఎం చంద్రబాబు



ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.సింహాచలం దుర్ఘటన దురదృష్టకరం: పవన్ కల్యాణ్‌సింహాచలంలో గోడ కూలడం కారణంగా క్యూ లైన్‌లో ఉన్న 8 మంది భక్తులు మృతి చెందారని తెలిసి తీవ్రగ్భ్రాంతికి లోనయ్యానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చందనోత్సవ వేళ ఈ దుర్ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నానని, భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని తెలిపారన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించానని పవన్ కల్యాణ్ అన్నారు.తీవ్ర ఆవేదనకు గురిచేసింది: మంత్రి లోకేష్ సింహాచలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీ హెచ్ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని, బాధితులకు మెరుగైన చికిత్స కోసం అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రులకు తరలిం చాల్సిందిగా యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయ చర్యల్లో పాల్గొన్నాయని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## మూడు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన.. షెడ్యూల్ ఖరారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1, 2 తేదీల్లో మహారాష్ట్ర), కేరళ ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ చేయనున్నారు.ఏపీలో ప్రధాని పర్యటన వివరాలుమే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు పూర్తి.. ఆ రెండే కీలకమన్న మంత్రి


అమరావతి, ఏప్రిల్ 30: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీలో పర్యటించనున్నారు. మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు పీఎం శంకుస్థాపన చేయనున్నారు. రోడ్ షోతో పాటు బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను ఈరోజు (బుధవారం) పురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తయా య్యయ న్నారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు పూర్తవుతాయని తెలిపారు.రవాణా, పార్కింగ్ ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. వర్షం



వస్తే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు ముందుగా చేశారన్నారు. ఈ సభకు 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్‌కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. 6500 – 7000 బస్సులు, 3000 కార్లకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## మోదీ రష్యా పర్యటన రద్దు

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రష్యా పర్యటన రద్దయింది. షెడ్యూల్ ప్రకారం మే 9న రష్యాలో జరిగే "విక్టరీ డే" సెలబ్రేషన్స్‌లో మోదీ పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయన పర్యటన రద్దయినట్టు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. పహల్గాంలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు కాల్చిచంపడంతో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై సోవియట్ రష్యా విజయానికి చిహ్నంగా 80వ 'విక్టరీ డే 'ను రష్యా జరుపుకోనుంది. ప్రధాన మంత్రి



నరేంద్ర మోదీ 2024 జూలైలో రష్యాలో పర్యటించారు. దానికి ముందు 2019లో వ్లాడివోస్టోక్ సిటీలో జరిగిన ఎకనామిక్ కాంక్లేవ్‌లో పాల్గొన్నారు.కాగా, ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి గట్టి జవాబు ఇచ్చి తీరుతామని భారత్ విస్పష్టంగా ప్రకటించింది. ఈ దుశ్చర్యకు పాక్ ఉగ్రమూకలే బాధ్యులని భారత్ గట్టి ఆధారాలు చూపుతోంది. 2019లో పుల్వామా దాడి అనంతరం జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి కావడంతో పహల్గాం ఉగ్రమూకలను ఎక్కడున్నా వేడాడతామని భారత్ ప్రతినబూనింది. ఈ దాడికి తామే కారణమంటూ లష్కరే తొయిబా అనుబంధ సంస్థ రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించడంతో భారత్ భగ్గుమంటోంది.

## గోడ కూలి ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరం..



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ , విశాఖపట్నం సింహాచలం చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు ఖఓఔఖీఈ నుండి రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు.

**రాహుల్ గాంధీ సంతాపం..**

విశాఖపట్టణం, సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్రగ్భ్రాంతికి గురి చేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు.

**సింహాచలం ఘటనపై కిషన్ రెడ్డి స్పందన..** విశాఖపట్టణం, సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు.కాగా సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటు చేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో 8 మంది భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది.

## పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. అదీకాక వేసవి కాలం కూడా కావడంతో.. గాలిలో తేమ సైతం లేక ప్రజలు ఓ విధమైన అసౌకర్యానికి గురవుతున్నారు. అలాంటి వేళ మే మొదటి వారంలో దేశంలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వాతావరణ పరిస్థితులు ఏర్పాడనున్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. వాయువ్య ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులతోపాటు బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.ఛత్తీస్‌గఢ్, జార్కండ్,



తూర్పు మధ్యప్రదేశ్, విదర్భా, ఒడిశాతోపాటు పశ్చిమ బెంగాల్‌లలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షం అక్కడక్కడా విస్తృతంగా కురుస్తుందని చెప్పింది. ఈ గాలులు సైతం 40 నుంచి 50 కిలోమీటర్ల మేర వీస్తాయని పేర్కొంది. ఈ తరహా వాతావరణం మే 3వ తేదీ వరకు కొనసాగుతోందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఒడిశాలో మాత్రం ఏప్రిల్ 29 నుంచి మే 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది.వాయువ్య భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో మే 1 నుంచి 5వ తేదీ వరకు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశముంది. అలాగే ఉరుములు, మెరుపులతోపాటు గాలులు 30 నుంచి 50 కిలోమీటర్లు వీచే అకాశముందని తెలిపింది. పంజాబ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లో సైతం ఏప్రిల్ 30 నుంచి మే 4వ తేదీ వరకు ఈ తరహా వాతావరణం నెలకొంటుందని పేర్కొంది. మరి ముఖ్యంగా తూర్పు ఉత్తరప్రదేశ్‌లో దుమ్ముతో కూడిన బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.న్యూఢిల్లీలో మే 2వ తేదీ వరకు ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పింది. ఇక ఉరుములు మెరుపులతో కూడిన సాధారణ వర్షం కురిసే అవకాశముందంది.

# సంపాదకీయం

గురువారం 01-05-2025

## అందుతున్న మేకిన్ ఇండియా ఫలాలు

మన పరిశ్రమలు కొత్త భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. భారత పారిశ్రామిక రథానికి చోదక శక్తిగా పనిచేస్తున్నాయి. మేక్ ఇన్ ఇండియాకు అసలైన మోడల్ గా నిలుస్తున్నాయి. భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.స్వదేశీ కంపెనీలైన పతంజలి, టాటా, అమూల్ వంటివి ఇండియన్ గ్రోత్ స్టోరీని మారుస్తున్నాయి.స్వదేశీ ఉద్యమం స్వాతంత్ర పోరాటంలో కీలకమైన ఘట్టం. ఇప్పుడు మరోసారి అదే స్వదేశీ ఉద్యమం.. భారత్ స్వయ సంవృద్ది పయనాన్ని నిర్దేశిస్తోంది. ఇది ఆర్థిక స్వావలంబనను మాత్రమే కాదు.. జాతీయ గౌరవాన్ని, సాంస్కృతిక గుర్తింపును ఇనుమడింపజేస్తోంది. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే భావన, తద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న ఆకాంక్ష ఈ మధ్య కాలంలో పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపే కార్యక్రమంలో అనేక స్థానిక పరిశ్రమలు నిరంతరం పనిచేస్తున్నాయి.భారత్ పరిశ్రమకు నిదర్శనంగా నిలిచే పతంజలి.. ఈ విషయంలో ఎంతో ముందడుగు వేసింది. బ్రాండ్ భారత్ ను ప్రమోట్ చేయడంలో ఎంతో ముందుంది. భారత్ ఆత్మ అయిన ఆయుర్వేదాన్ని ప్రపంచ దేశాలకు పెద్ద ఎత్తున తీసుకెళ్తోంది. స్వదేశీ పారిశ్రామికోద్యమంలో ప్రధానమైన 'మేడ్ ఇన్ ఇండియా ను పతంజలి తమ కోర్ బిజినెస్ ప్రిన్సిపల్‌గా పాటిస్తోంది. ప్రపంచానికి ఆయుర్వేదాన్ని అందించిన భారత్ నుంచి ఆ బ్రాండ్ తెలిసేలా పతంజలి.. ఆయుర్వేద, సహజ ఉత్పత్తులైన సబ్బులు, నూనెలు, ఔషధాలు, ఇతర ఆహార పదార్థాలను ఇంటింటికీ చేరుస్తోంది. గడచిన 15 ఏళ్లలో పతంజలిని ప్రతి ఇంటిలో ఉపయోగించే పేరుగా మలిచి అసలైన అర్థం చెప్పింది.అంతేకాదు.. వందేళ్లకు పైగా భారత్ ఇండస్ట్రీకి చిరునామాగా నిలిచిన టాటా గ్రూప్, రిలయన్స్ జియో, అమూల్ డైయిరీ వంటివి కూడా భారత్‌లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పేరున్న ప్రొడక్టులు. బ్రాండ్ స్వదేశీ అన్నదాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు. ఎక్కువగా స్వదేశీ ఉత్పత్తులు వాడమని ఆయన తరుచుగా చెబుతూనే ఉన్నారు. 2020 లోని ఓ ప్రసంగంలో స్వదేశీని ప్రచారం చేయడం అనేది మన మంత్రం కావాలి. మన ఉత్పత్తులను ఉపయోగించాలి. అదే ఆత్మనిర్భర భారత్‌కు అసలైన పునాది " అని ఆయన స్పష్టంగా చెప్పారు. రసాయన రహిత వ్యవసాయాన్ని చేపట్టాలని ఆయన తరచుగా చెబుతున్నారు. ఇది స్వావలంబనలో ఓ భాగమన్నారు. ఈ నినాదం కేవలం ఆర్థిక బలోపేతానికి ఇచ్చింది మాత్రమే కాదు. సమాజిక, పర్యావరణ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రధాని ఆ పిలుపునిచ్చారు.ఇటీవల అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే స్వదేశీ ఆవశ్యకత మనకు అర్థం అవుతుంది. ఇది దిగుమతులపై పడుతున్న భారాన్ని తగ్గించడమే కాదు. మన స్థానిక రైతులు, కుటీర పరిశ్రమలు, కళాకారులకు చాలా ప్రోత్సాహాన్నిస్తుంది. స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని ఇప్పటికే మొదలైన ఆలోచన మరింత బలోపేతం కావాలిసిన అవసరం ఉంది . స్వదేశీ ఉద్యమం కొనుగోలుకు సంబంధించిన నిర్ణయం మాత్రమే కాదు.. జాతి నిర్మాణానికి సంబంధించిన ఓ ముందడుగు. మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం.మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి. 2020లో టాయ్‌ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినప్పటి నుంచి ఎగుమతులు 239 శాతం పెరిగాయి.

# ప్రతి 4 నెలలకు ఒక కమిషనర్...

హైదరాబాద్, ఏప్రిల్ 30, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?.దేశంలోనే పెద్ద కార్పొరేషన్లలో ఒకటి. వేలాది కోట్ల రూపాయల బడ్జెట్. కోటి మందికి పైగా జనాభా. అలాంటి కార్పొరేషన్ లో పథకాలు అమలు చేయాలన్నా?ప్రాజెక్టులు టేకప్ చేయాలన్నా..పనులు-ప్రాధాన్యతలు-అవసరాలను బట్టి చేపట్టాలన్నా వాటిపై ఉన్నతాధికారులకు సరైన అవగాహన ఉండాలి.16నెలల్లో నలుగురు కమిషనర్లు?ఇదీ మన జీహెచ్ఎంసీ పరిస్థితి అన్న టాక్ తెలంగాణ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. హైదరాబాద్ నగరాభివృద్ధికి జీహెచ్ఎంసీ అనేది గుండెకాయ లాంటిది. అలాంటి జీహెచ్ఎంసీలో పట్టుమని 16నెలలు కూడా కాలేదు. అప్పుడే నలుగురు కమిషనర్లు మారారు. దీంతో నగరాభివృద్ధి కొంత కుంటుపడుతోందన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. ఎందుకంటే జీహెచ్ఎంసీ 625 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన భారీ లోకల్ బాడీ. చావు పుట్టుకల లెక్కల నుండి మొదలుకొని వేలాది కోట్ల రూపాయల ప్రాజెక్టుల టేకప్ వరకు అనేక పనులు సిటిజన్స్ కు చేసి పెట్టాల్సిన సంస్థ.ఇలాంటి ముఖ్యమైన గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పోస్ట్ అంటే అంత ఆషామాషి కాదు. ఉదయం పారిశుధ్యం నుండి మొదలుకొని రాత్రి స్ట్రీట్ లైట్స్ వరకు పనులన్నింటినీ చక్కబెట్టాలి. ఇలాంటి ముఖ్యమైన కార్పొరేషన్ లో అన్ని పనులను అధికారులతో సమన్వయంతో కలిసి ముందుకు తీసుకెళ్లాలి. ఒక్కమాటలో చెప్పాలంటే బల్దియా బాస్..ఆల్ ఇన్ వన్ అని చెప్పాలి. అయితే జీహెచ్ఎంసీకి వస్తున్న అధికారులు ముచ్చటగా మూడు-నాలుగు నెలలు కాకముందే సీటు మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.2023 సాధారణ ఎన్నికల కంటే కొద్ది నెలల ముందే జీహెచ్ఎంసీకమిషనర్ గా వచ్చిన రోనాల్డ్ రోస్ ను ఎన్నికలు పూర్తైన తర్వాత ఏడు నెలల్లోనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. ఆ స్థానంలో అమ్రపాలి కాటానుగా నియమించింది. రెండు నెలలు ఇంచార్జిగా కొనసాగించి ఆ తర్వాత పూర్తిస్థాయిలో

### ఇదేం పాలనా... గ్రేటర్ హస్తవ్యస్తం

మరో రెండు నెలలు అవకాశం కల్పించింది.అమ్రపాలి కేవలం 4 నెలలు మాత్రమేజీహెచ్ఎంసీ కమిషనర్ గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఏపీకి వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో ఇలంబర్తిని గ్రేటర్ కమిషనర్ గా నియమించింది ప్రభుత్వం. జీహెచ్ఎంసీలో రిపోర్టు చేసే కంటే ముందే జార్ఖండ్ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించడంతో ఝార్ఖండ్ నుండే నెల రోజులపాటు గ్రేటర్ పరిస్థితిని చక్కబెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఉన్న ఇలంబర్తి. 2024 నవంబర్ 14 నుండి పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకున్న ఇలంబర్తి..కేవలం 5 నెలల్లోనే మళ్లీ ట్రాన్స్ ఫర్ అయ్యారు. ఇప్పుడు ఇలంబర్తి స్థానంలో ప్రభుత్వం ఆర్ వి కర్ణన్ నుజీహెచ్ఎంసీ నూతన బాస్ గా నియమించింది.జీహెచ్ఎంసీపై పట్టు సాధిస్తున్న తరుణంలో ఈ విధంగా 4నెలలోకోసారి కమిషనర్లను మార్చడంతో పాలన గాడి తప్పుతుందన్న వాదనలు గ్రేటర్లో వినిపిస్తున్నాయి. మొదట్లో రోనాల్డ్ రోస్ జిహెచ్ఎంసిపై పట్టు సాధించి అనేక పనులను వేగంగా కంప్లీట్ చేసే తరుణంలోనే ఆయన ట్రాన్స్ ఫర్ కాగా?తాజాగా ఇలంబర్తి కూడా బదిలీ కావడం చూస్తుంటే బల్దియా పాలన ఏడాది కాలంగా మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా తయారైందిఇటీవల కాలంలో జిహెచ్ఎంసిలోని అనేక అక్రమాలపై ఫోకస్ చేశారు ఇలంబర్తి. ఉన్నతాధికారులందరూ పనుల్లో ఉండేటట్లు ఆయా విభాగాల్లో ఉన్న లోపాలను గుర్తించి వేగంగా సిటిజన్స్ కు సేవలు అందేలా ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క విభాగంలోని లోపాలను గుర్తించి వాటిలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణలు కూడా చేయించారు. ఇంజనీరింగ్ విభాగంలో పలు సర్కిళ్లలో పనులు కాకుండానే బిల్లులు చెల్లించారన్న ఆరోపణలపై విచారణ జరిపించారు.అందులో కొన్ని అంశాల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించిన కమిషనర్..చర్యలకు ఉపక్రమించే తరుణంలోనే తాజాగా ట్రాన్స్ ఫర్ అయ్యారు. బర్త్ అండ్ డెత్..మలేరియా విభాగంలో కూడా విజిలెన్స్ ఎంక్వైరీ చేయించి ప్రాథమికంగా కొన్ని చర్యలు తీసుకున్నారు. ఇక పన్నుల వసూళ్లలోనూ..ఫిర్యాదులు అందడంతో వాటిని కూడా పరిష్కరించి వ్యవస్థను గాడిన పెట్టారు ఇలంబర్తి. అందువల్లే ఈ ఏడాది 2వేల,40 కోట్ల రూపాయల ఆస్తి పన్నును వసూలు చేసి రికార్డును క్రియేటర్ చేసింది జీహెచ్ ఎంసీ.రోనాల్డ్ రోస్, అమ్రపాలి?తాజాగా ఇలంబర్తి..జీహెచ్ ఎంసీ కమిషనర్లుగా పాలనపై ఫోకస్ పెట్టి తమదైన ముద్ర వేసే సమయంలోనే వారిని మార్చి వేస్తుండడం కారణంగా బల్దియా పాలన గాడిన పరిస్థితి లేకుండా పోయింది. అయితే ఇలా వరుసగా కమిషనర్లు మారడం వెనుక ప్రజాప్రతినిధుల హస్తం ఉందన్న చర్చ సాగుతోంది. మరి ఇప్పటివరకు మారిన ముగ్గురు అధికారులు కూడా ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న పేరుంది. జీహెచ్ఎంసి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు?ఇలా ఎవరు చెప్పినా ఎన్ని ఒత్తిళ్లు చేసినా నిబంధనల ప్రకారమే వీరంతా నడుచుకున్నారు.మేయర్ కార్యాలయంలో పనిచేసే రిటైర్డ్ ఉద్యోగుల ఎక్స్ టెన్షన్ విషయంలోనూ?లిమిట్ కు మించి చేసిన బిల్లుల చెల్లింపుల్లోనూ కమిషనర్లందరూ చాలా స్ట్రిక్ట్ గా వ్యవహరించారని బల్దియాలో టాక్. ఇక ఉద్యోగుల ట్రాన్స్ ఫర్స్ విషయంలోనూ?నిబంధనలు పాటించని నిర్మాణాల ఆక్యుపెన్సీవ్ సర్టిఫికెట్ల జారీ చేసే విషయంలోనూ నగర ప్రజా ప్రతినిధుల మాటలు భే ఖాతరు చేశారన్న వాదనలు ఉన్నాయి. మేయర్ కార్యాలయంతో పాటు ప్రజా ప్రతినిధుల విషయంలో కొనసాగిన గ్యాప్ వల్లే కమిషనర్లు మారుతున్నారా అనే అంశానికి బల్దియా ప్రధాన కార్యాలయంలో అవుననే సమాధానం వస్తుందన్న టాక్ విన్పిస్తోంది.అయితే త్వరలోనే జీహెచ్ఎంసీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ముక్కుసూటిగా ఉండే ఇలంబర్తిని ట్రాన్స్ ఫర్ చేసి.. ఆర్వీ కర్ణన్ ను నూతన కమిషనర్ గా నియమించడం వెనుక ఏదో మర్మం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది.

# ఆపరేషన్ లోకల్ లో కమలం




హైదరాబాద్, ఏప్రిల్ 30, రాజకీయాల్లో ఇప్పటి వరకూ ఓ లెక్క, ఇప్పటి నుంచి మరో లెక్క అంటోంది బీజేపీ. లెక్కలు మారబోతున్నాయని ప్రత్యర్థులకు హెచ్చరిక సైరన్ చేస్తోంది. అధికారం దిశగా సరికొత్త వ్యూహా?లకు పదునుపెడుతూ ముందుకు సాగుదాం అంటోంది బిజెపి అదిష్టానం. కేవలం మాటలు మాత్రమే కాదు, ఇప్పటికే ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు సంకేతాలందుతున్నాయి.తెలంగాణలో గతంతో పోల్చితే బిజెపి బాగా బలపడింది. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్ర రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ తరువాత తామే అంటూ ఆ పార్టీ నేతలు మాంచి జోష్ మీదున్నారు. ప్రభుత్వంపై విమర్శలు, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిల?లో మతం కార్డు ప్రయోగించడం అందులో భాగమే అంటున్నారు. ఇలా రాష్ట్ర రాజకీయాల్లో బిజెపి నేతలు జోరు పెంచుతున్నారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి అధికారం కోసం ఉవ్విల్లూరుతున్న బిజెపి అధిష్టానానికి మాత్రం ఆ కల నెరవేరడం లేదు. కలగానే మిగులుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల తరువాత నుంచి బిజెపి లెక్క మారింది. అదృష్టం జస్ట్ ఒక్క అడుగు దూరంలోనే ఉందని నాయకత్వం నమ్ముతోంది. తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం, ఈసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యం అనే ధీమాలో ఉన్నారు బిజెపి నేతలు.ఈసారి కేవలం మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపించాలని అధిష్టానం సీరియస్‌గా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు చాలా టైం ఉంది, ఇప్పుడే ఎందుకంత తొందర అనుకుని వదిలేస్తే కుదరదు. ఇప్పటి నుంచి జనంలోకి వెళ్లాలి. పార్టీ క్యాడర్‌ను మరింత బలోపేతం చేసుకోవాలి. బలం, బలగం చేజారకుండా చేయడంతోపాటు బలహీనతలపై అందకంటే ఎక్కువ శ్రద్ధపెట్టాలని కేంద్ర పెద్దలు భావించారు. అందుకే తెలంగాణలో ఇప్పటి నుంచే ఆపరేషన్ లోకల్ మొదలు పెట్టాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ ఆపరేషన్ లోకల్‌లో భాగంగా తెలంగాణలోని జిల్లాల వారీగా పార్టీ బలాలు, బలహీనతలు గుర్తించే బాధ్యతను కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అప్పగించినట్లుగా సమాచారం. ముఖ్యంగా ఖమ్మం,వరంగల్ , నల్గండ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఫిక్సయ్యారట కేంద్రపెద్దలు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ జిల్లాలోనే పార్టీ బలహీనంగా ఉందని రాష్ట్ర నాయకత్వంతోపాటు, కేంద్రం సైతం ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మూడు జిల్లాల్లో పార్టీ బలాలు ,బలహీనతలు వెంటనే గుర్తించాలి. స్థానిక సమస్యలపై పోరాటం చేసేందుకు కార్యచరణ రూపొందించాలి. ఇతర పార్టీల నుంచి సమర్థులైన నాయకులను ఆకర్షించాలి. పార్టీలో చేరికలపై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని కదిలించేలా నిరసనలు, ఆందోళనలు చేసేందుకు బిజెపి నేతలు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల?లో ఇప్పటికే ఏర్పడ్డ బూత్ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీల ఎన్నికపై మరోసారి క్రాస్ చెక్ చేసేందుకు ఇన్ ఛార్జ్ లను అధిష్టానం నియమించినట్లు తెలుస్తోంది. క్యాడర్‌ను ఉత్తేజపరిచే కార్యక్రమాలతోపాటు, ఆర్ ఎస్ ఎస్, విహెచ్పీ వంటి సంఘ్ పరివార్ సంస్థలతో కలసి ప్రజాసమస్యలపై పోరాటం చేయడం ద్వారా లోకల్ గా ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. ఇలా ఓ వైపు ఈ జిల్లాలో నిర్మాణాత్మకంగా కార్యకర్తలను తయారు చేసుకోవడంతోపాటు, ప్రభుత్వం చేపట్టే ప్రజావ్యతిరేక విధానాలపై జనాన్ని సంఘటితం చేయడం, వారికి మద్దతుగా పోరాడుతూ బిజేపీ అంటే లోకల్, లోకల్ అంటే బిజెపి అనేలా ఇప్పటి నుంచి ప్రజలకు మరింత దగ్గరవ్వాలని భావిస్తోంది. ఇలా ఆపరేషన్ లోకల్ పై దృష్టిపెట్టడం ద్వారా అధికారం చేతి నుంచి కమలం వశం చేసుకొచ్చనే మాస్టర్ ప్లాన్‌తో తెలంగాణలో బీజెపి వ్యూహాత్మకంగా దూసుకోపోతోంది.

# కాళేశ్వరం తప్పంతా బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

### కుండబద్దలు కొట్టిన ఎన్ ఎస్ డీఏ నివేదిక

హైదరాబాద్, ఏప్రిల్ 30 కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ నివేదికను విడుదల చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై అధ్యయనం చేసిన ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారికి ఎన్‌డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్ ఇటీవల లేఖ రాశారు. బ్యారేజీల నిర్వహణ లోపాలే ఈ సమస్యలకు కారణమన్నారు. మేడిగడ్డలోని బ్లాక్‌లను పూర్తిస్థాయిలో పరీక్షించాలని నివేదికలో పేర్కొంది. .మేడిగడ్డ బ్యారేజ్ ఘటన2023 అక్టోబర్ 21 - మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్ 20 నంబర్ పిల్లరు కుంగిపోయింది.2023 అక్టోబర్ 22 - కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్, సీడీఓలు బ్యారేజీ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించింది.2023 అక్టోబర్ 25 - నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం ఇంజినీరింగ్ చీఫ్, ఎల్ అండ్ టీ బ్యారేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు బ్యారేజీ కుందిన ప్రాంతాన్ని పరిశీలించారు. అక్టోర్ 28వ తేదీన రామగుండం ఈఎన్సీ ఎన్డీఎస్ఏ బృందానికి బ్యారేజీ వివరాలు అందించారు.2023 నవంబర్ 1న - నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులు మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి కారణాలతో నివేదికను రూపొందించింది. నవంబర్ 4న తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించింది.2024 ఫిబ్రవరి 13న మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, బ్యారేజీలను పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని రాష్ట్రప్రభుత్వం ఎన్డీఎస్ఏను కోరింది. కాళేశ్వరం మూడు బ్యారేజీలను పరిశీలించేందుకు ఎన్డీఎస్ఏ ఏడుగురు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్ ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది.ఏప్రిల్ 24, 2025న ఎన్డీఎస్ఏ కాళేశ్వరం ప్రాజెక్టుపై తుది నివేదిక సమర్పించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ...ప్రజాధనంతో నాణ్యత లేకుండా బ్యారేజీలను నిర్మించి ఘోరమైన మానవ నిర్మిత విపత్తును సృష్టించారని నివేదిక పేర్కొంది. బ్యారేజీ నిర్మాణంలో వైఫల్యం, క్వాలిటీ కంట్రోల్ లేకపోవడం, బ్యారేజీల ఆపరేషన్, మెయింటెనెన్స్ వైఫల్యాలను ఎన్డీఎస్ఏ కమిటీ ఎత్తి చూపించింది.ఎన్‌డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కక్కుర్తి వల్ల రాష్ట్రానికి చాలా నష్టం జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.ఎక్కువ కమీషన్లు కోసం కక్కుర్తి పడి బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు.

# మైండ్ గేమ్ లో మావోయిస్టులు

వరంగల్ , ఏప్రిల్ 30, బచావో కర్రెగుట్టల పేరుతో.. భద్రతా బలగాలు దూసుకెళ్లాయి. దాదాపు ఏడు రోజులుగా జల్లెడ పడుతున్నాయి. భారీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో సాయుధ బలగాలు ముందుకెళ్లినా.. ఫలితం లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే.. మావోయిస్టులు కావాలనే భద్రతా బలగాలను కర్రెగుట్టల వైపు రప్పించారా.. బలగాల దృష్టి మరల్చి మరో ప్రాంతానికి వెళ్లారా అనే చర్చ జరుగుతోంది. మావోయిస్టులు మరేదో వ్యూహం పన్నారనే చర్చ నడుస్తోంది.రెండు వారాల కిందట మావోయిస్టులు ఓ లేఖను విడుదల చేశారు. తమ రక్షణ కోసం కర్రెగుట్టల్లో బాంబులు అమర్చామని.. ఆదివాసీలు ఇటువైపు రావొద్దని హెచ్చరించారు. ఆ లేఖ కాస్త చర్చనీయాంశంగా మారింది. అయితే.. రాజ్యానికి బలం ఎక్కువ అని తెలిసి.. తాము ఉన్నచోటును మావోయిస్టులు ఎందుకు చెప్తారనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ లేఖ ద్వారా బలగాలను ఇటువైపు రప్పించి.. మావోలు మరో ప్రాంతానికి వెళ్లారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కర్రెగుట్టల్లో బాంబులు అమర్చినట్టు మావోయిస్టులు ప్రకటన చేసి.. అగ్రనేతలను సేఫ్ ప్లేస్‌కు తరలించినట్టు ప్రచారం జరుగుతోంది. వ్యూహాత్మకంగానే మావోలు ఈ ప్రకటన చేశారని.. తెలుస్తోంది. ఇతర రాష్ట్రాల్లోని అడవుల్లో కూంబింగ్ చేస్తున్న బలగాలు కూడా ఇక్కడికి రావడంతో.. మావోయిస్టులు వేరే ప్రాంతానికి సులభంగా వెళ్లి ఉంటారనే చర్చ జరుగుతోంది. దీనిపైనా బలగాలు ఆలోచిస్తున్నట్టు సమాచారం.నిజంగా మావోయిస్టులు కర్రెగుట్టల్లో ఉంటే.. బలగాలు డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించాయి. కానీ.. ఆశించిన స్థాయిలో మావోల కదలికలు గుర్తించలేదు. అంటే అసలు కర్రెగుట్టల్లో వారు లేరనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉంటే.. ఇన్నిరోజులు కూంబింగ్ జరుగుతున్నా.. వేలాది మంది జవాన్లు జల్లెడ పడుతున్నా.. ఎవ్వరూ ఎందుకు కనిపించరనే ప్రశ్న.. హాట్ టాపిక్‌గా మారింది.వాస్తవానికి కర్రెగుట్టలు చాలా ఎత్తులో ఉంటాయి. ఒకవేళ నిజంగా మావోయిస్టులు ఆ గుట్టలపై ఉన్నారనుకున్నా.. వారికే అనుకూల పరిస్థితులు ఉంటాయి. బలగాలు కింది నుంచి గుట్టలపైకి ఎక్కాలి. ఈ క్రమంలో కాల్పులు జరిగితే.. ఇరువైలా భారీగా ప్రాణ నష్టం ఉండేది.. అని గతంలో ఆ ప్రాంతంలో పనిచేసిన ఓ రిటైర్డ్ పోలీస్ అధికారి వెల్లడించారు. ఇప్పటికే మావోయిస్టులు ఎత్తైన ప్రాంతంలో ఉంటే.. పైనుంచి కాల్పులు జరపడం ఈజీ అని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. కర్రెగుట్టల ప్రాంతంలో వడగాలులు బలంగా వీస్తున్నాయి. ఇలాంటి సమయంలో కూంబింగ్ సజావుగా సాగడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే చాలామంది జవాన్లు వడదెబ్బకు గురయ్యారు అనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో బలగాలు ప్లాన్ మార్చుకున్నట్టు తెలుస్తోంది. ఇలా కూంబింగ్, దాడులు కాకుండా.. బేస్ క్యాంపులు ఏర్పాటు చేస్తే మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

## ధరణి దరఖాస్తులు..భూ భారతిలో పెట్టుకోవాలి


నల్గొండ, ఏప్రిల్ 30, రాష్ట్రంలోని భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పోర్టల్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందేభూ సమస్యలపై ధరణిలో చేసుకున్న అప్లికేషన్లను రిజెక్ట్ అవుతున్నా యి. భూ భారతి పోర్టల్ అందుబాటులోకి రావడం, అలాగే, కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి రావడంతో పాత దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. దరఖాస్తుదారులు భూ భారతి పోర్టల్లోనే మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవాలని అధికారులు అంటున్నారు. త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, అందులోనూ మాన్యువల్గా దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణలో భూ భారతి పోర్టల్ను తీసుకొచ్చే సమయానికి ధరణిలో 81,000కుపైగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.ధరణిలోని పెండింగ్ దరఖాస్తులను భూ భారతి పోర్టల్కు బదిలీ చేశారు. భూ భారతి చట్టం తీసుకురావడంతో పాటు తహసీల్దార్, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల్లో అధికారాలను వికేంద్రీకరించడంతో చిన్నపాటి సమస్యలలు తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కారం అవుతాయి.

# కలకలం రేపుతున్న సర్వే

విజయవాడ, ఏప్రిల్ 30, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతోంది. ప్రభుత్వం పాలనతో పాటు సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు నేరుగా ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. అయినా కొంతమంది ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావడం లేదు. తాజాగా విలువడిన ఓ సర్వే ఈ విషయాన్ని చెబుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈసారి కూటమి కచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందని చెప్పిన సర్వే నిపుణుల్లో ప్రవీణ్ పుల్లట ఒకరు. ఆయన చెప్పిన అంచనాలు ఎన్నికల్లో దాదాపు నిజమయ్యాయి. దీంతో కూటమి ఘనవిజయం సాధించింది. అయితే ఇప్పుడు అదే ప్రవీణ్ పుల్లట కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపై సంచలన ట్వీట్ చేశారుకూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చాలామంది పనితీరు ఆశాజనకంగా లేదని ఇప్పటికే పలుమార్లు ట్వీట్ల రూపంలో తన సర్వే అంశాలను వెల్లడించారు ప్రవీణ్ పుల్లట. అయితే తాజా గణాంకాల ప్రకారం ఈసారి 41 మంది కూటమి ఎమ్మెల్యేలకు మళ్లీ టిక్కెట్ రాదని.. వచ్చినా ఓడిపోతారని సోషల్ మీడియాలో సంచలన ట్వీట్ చేశారు. దీంతో ఇది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనున్న తరుణంలో మరిన్ని సంచలన విషయాలు బయటపెడతానంటూ ప్రవీణ్ పుల్లట మరో ట్వీట్ చేశారు. 92 శాతం వన్ టైం ఎమ్మెల్యేలు మొదటిసారి.. చివరిసారి అంటూ మరో కామెంట్ కూడా పెట్టారు. అయితే ఇది ఎవరి గురించి అన్న విషయం మాత్రం చెప్పలేదు. అయితే ప్రవీణ్ పుల్లట త్వరలో మరిన్ని అంశాలు బయట పెడతారా? లేకుంటే హింట్స్ తో సరి పెడతారా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.ఏపీలో కూటమిఅంతులేని మెజారిటీతో గెలిచింది. 164 అసెంబ్లీ సీట్లతో ఏకపక్ష విజయం సాధించింది. అయితే ప్రభుత్వం ప్రజల అంచనాలకు చేరుకోలేకపోతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంకా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం, అటు పాలన సైతం సజావుగా సాగకపోవడం వంటి కారణాలతో ప్రభుత్వం పై అసంతృప్తి ఉంది. కానీ ఏడాది పాలన కూడా పూర్తి కాకపోవడంతో అది వ్యతిరేకత కు టర్న్ కాలేదు.

అయితే ఎన్నికలకు ముందు కూటమికి అనుకూలంగా ఉండే ప్రవీణ్ పుల్లట సర్వే.. ఇప్పుడు వ్యతిరేకంగా మారడం మాత్రం మూడు పార్టీల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదన్న విమర్శలు వస్తున్న తరుణంలో సీఎం చంద్రబాబు కఠిన చర్యలకు ఉపక్రమించాలన్న డిమాండ్ వినిపిస్తోంది2024 ఎన్నికల్లో చాలామంది కొత్తవారికి అవకాశం ఇచ్చారు. దాదాపు 80 నుంచి 100 మంది కొత్తగా ఎన్నికైన వారే. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు చంద్రబాబు. ప్రజలు బాధ్యతతో ఈ విజయాన్ని కట్టబెట్టారని.. దీనిని నిలుపుకోవాల్సిన అవసరం ఉందని కూడా చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎమ్మెల్యే పై ఉందని తేల్చి చెప్పారు. అటు తర్వాత కూడా వర్క్ షాపులు నిర్వహించి మరి చాలా అంశాలపై గట్టిగానే హెచ్చరికలు పంపారు. అయినా సరే కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలిలో మార్పు రావడం లేదు. మరి ఈ సర్వే తోనైనా జాగ్రత్త పడతారా? లేదా? అన్నది తెలియాలి.

## అంతు చిక్కని కమల వ్యూహం



ఏలూరు, ఏప్రిల్ 30, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కొత్త పంథాను ఎంచుకుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అంతే కాదు వారికి పదవులను కేటాయించడంలోనూ ముందుంటున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోమాత్రం పూర్తి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత కొన్నేళ్ల నుంచి బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే పట్టు బిగించుకోవడానికి, పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అంతే కాకుండా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని బలమైన సంకేతాలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం క్యాడర్ లోకి పంపే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నేతలను కూడా పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కట్టబెడుతుండటం చర్చనీయాంశమైంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణను తీసుకుంటే అక్కడ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చినప్పటికీ ఆమెకు పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమించడమే కాకుండా తర్వాత పార్లమెంటు టిక్కెట్ కూడా ఇచ్చారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఎంపీ సీటును కేటాయించారు. అదే మాదిరిగా టీఆర్ఎస్ లో సుదీర్ఘకాలం ఉండి వచ్చిన ఈటల రాజేందర్ కు కూడా ప్రాధాన్యత ఇస్తూ పార్లమెంటుకు ఎన్నికయ్యేలా చర్యలు తీసుకుంది. కాకపోతే తెలంగాణలోనూ కేంద్ర మంత్రి పదవులు మాత్రం పార్టీని నమ్ముకున్న వారికే ఇచ్చింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తొలి నుంచి బీజేపీలో కిందిస్థాయి నుంచి పనిచేసి వచ్చిన వారికి అవకాశం కల్పించింది. రాజ్యసభ స్థానం కూడా సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణ్ కు ఇచ్చింది. తమిళనాడులో కూడా అన్నాడీఎంకే నుంచి వచ్చిన నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన పురంద్రీశ్వరికి, కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక మంత్రి పదవుల విషయానికి వచ్చే సరికి పార్టీలో కొత్తగా చేరిన వారికి కాకుండా బీజేపీ సిద్ధాంతాలను నమ్మిన వారికి అందలం ఎక్కించారు. రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు. అలాగే కేంద్ర మంత్రి పదవి కూడా నరసాపురం నుంచి తొలి సారి ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేశారు. ఈ నిర్ణయాలన్నీ పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపగా కూటమి లోని మిత్ర పక్షాలే ఒకింత ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న... తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి కూడా ఎవరికీ తెలియని పేరున్న నేతను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడిగా నేడు బీజేపీకి చెందిన పాక వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. భీమవరానికి చెందిన పాక వెంకట సత్యనారాయణను అనూహ్యంగా బీజేపీ ఎంపిక చేసింది. పాక వెంకట సత్యనారాయణ బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎంపిక చేయడంతో బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నట్లయింది. పాక వెంకట సత్యానారాయణ ఎంపిక తో బీజేపీ స్ట్రాటజీఏందో అర్థమవుతుంది. బీజేపీ చాలా ముందు చూపుతో ఇలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

## గ్రాండ్ గా గ్రౌండ్ ప్లానింగ్...

విజయవాడ, ఏప్రిల్ 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పనిచేసినా చాలా పకడ్బందీగా చేస్తారు. ఆయన డ్రీమ్ ప్రాజెక్టును లాంచ్ చేయడానికి ఎప్పుడైనా గ్రాండ్ గానే ప్లాన్ చేస్తారు. దానివల్ల ప్రచారంతో పాటు హైప్ క్రియేట్ అవుతుందని, దాని వల్ల రాష్ట్రానికి ఎంతో ఉపయోగముంటుందని చంద్రబాబు భావిస్తారు. ఇప్పటి వరకూ పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనూ ప్రతి పనికీ రాజకీయాన్ని జోడించి తనకు కీర్తి ప్రతిష్టల స్థాయిని మరింత పెంచేలా చంద్రబాబు డిజైన్ చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇప్పటికీ హైదరాబాద్ ఐటీ రంగంలో అభివృద్ధి చెందిందని అన్నా, నేటికీ హైదరాబాద్ అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జించి పెట్టే ప్రాంతంగా తీర్చిదిద్దింది ఎవరన్నా ప్రత్యర్థులు సయితం చంద్రబాబు వైపు వేళ్లు చూపించాల్సిందే.సంపద పెరుగుతుందని... అదే చంద్రబాబు నాయుడు కోరుకునేది. కావాల్సింది. అందుకే తాజాగా అమరావతి రాజధాని పునర్మిరాణ పనుల ప్రారంభం పేరిట చంద్రబాబు చేస్తున్న హడావిడి వెనక కూడా అంతే బలీయమైన ఆకాంక్ష ఉందంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని పనులకు శంకు స్థాపనలు చేసి వెళ్లిన తర్వాత ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ధరలు మరింత పెరుగుతాయని ఆయనకు తెలుసు. నిర్మాణ పనులు ప్రారంభమయిన తర్వాత ఇక్కడ ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు వచ్చి రియల్ వ్యాపారం ఊపందుకుని పరోక్షంగా ప్రభుత్వానికి కూడా సంపద చేకూరుతుందని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో అనేక సంస్థలు కూడా అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయని చంద్రబాబు ఆశిస్తున్నారు. . అమరావతి పునర్నిర్మాణం పేరుతో ఖర్చు పెట్టే ప్రతి పైసా రాష్ట్రానికి అంతే వేగంగా తిరిగి వస్తాయని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకోసమే కొంత ఆర్భాటమైనా తాను అనుకున్నది చేసి తీరాలన్న పట్టుదలతో చంద్రబాబు ఉన్నారు. ఒకటి కాదు..రెండు కాదు.. లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అదనంగా సంపదను సమకూర్చుకోవాలంటే ఆ మాత్రం రిస్క్ తీసుకోక తప్పదు. వాస్తవానికి అయితే మరో ఏ ముఖ్యమంత్రి అయినా రాజధాని పునర్నిర్మాణ పనులు పేరిట ఇంత పెద్ద స్థాయిలో సభను ఏర్పాటుచేయరు. కానీ చంద్రబాబు ఆలోచన మాత్రం వేరుగా ఉంటుంది. అమరావతి కల సాకారమయితే తన పేరు చిరస్థాయిగా మిగిలిపోతుందన్న భావనతో ఆయన ఒక్కొక్క అడుగూ ముందుకు వేస్తున్నారు.. ప్రధాని నరేంద్ర మోదీ రావడంతో కొంత హైప్ రావడమే కాకుండా ఈ కార్యక్రమంతో చంద్రబాబుకు తన ఇమేజ్ కూడా మరింత పెరుగుతుందని తెలుసు. ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమాన్ని కలగలుపుతూ తీసుకెళ్లేది చంద్రబాబు మాత్రమేనని ఇప్పటికే ప్రజలు నమ్ముతారు. ఆ నమ్మకం చెక్కు చెదరకుండా ఉండేందుకే చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణ పనుల కు శంకుస్థాపన కార్యక్రమానికి భారీగా ప్లాన్ చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. మరొక వైపు దేశంలోనే అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరగడం ఖాయమని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఆలోచనలు గ్రౌండ్ అయితే మాత్రం గ్రాండ్ సక్సెస్ అయినట్లేనని అనుకోవాల్సి ఉంటుంది.

## సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు

వియవాడ, ఏప్రిల్ 30, ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. వేల సంఖ్యలో అనర్హులను గుర్తిస్తున్నారు. వికలాంగుల పెన్షన్లలో ఇప్పటి వరకు 65వేల మంది అనర్హులను గుర్తించారు. పెన్షన్ల తనిఖీ పూర్తయ్యేనాటికి ఈ సంఖ్య మరింత పెరగనుంది.ఏపీలో సామాజిక పెన్షన్ల తనిఖీలో తవ్వే కొద్దీ అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనర్హులకు పెన్షన్లు చెల్లిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో ఏపీ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ల తనిఖీ చేపట్టింది. వికలాంగులకు రూ.6 వేల నుంచి రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులు వాటిని దక్కించుకుంటున్నారు.ఏపీప్రభుత్వం అందిస్తోన్న సామాజిక పెన్షన్లను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పొందుతున్నవారి డొంక కదులుతోంది. గత మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక పెన్షన్లను వైద్య బృందాలతో తనిఖీ చేయిస్తోంది. ఈ క్రమంలో బోగస్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారిని పెద్ద సంఖ్యలో గుర్తించారు.ఏపీలో నెలకు రూ.6 వేలు నుంచి రూ.15వేల వరకు సామాజిక పెన్షన్లను చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో తొలిదశలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న వారిలో అనర్హులను గుర్తించి వాటిని తొలగించారు.రెండో దశలో మార్చి నుంచి రూ.6 వేల పెన్షన్ పొందుతున్న వారికి క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించిన అనర్హులను తొల గిస్తున్నారు. శారరీక వైకల్యంలో భాగంగా అయిదు విభా?గాల్లో ప్రతి నెల 8లక్షల మందికి రూ.6 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్ర వరి నుంచి ఆరోగ్య శాఖ, సెర్ప్ అధికారుల బృందాలు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. లబ్దిదారులను ఎంపిక చేసిన ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం సూచించింది.మొత్తం పెన్షనర్లలో 4లక్షల మంది ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న వారున్నారు. మిగిలిన వారిలో ఈఎన్టీ, కంటి చూపు లోపం, మానసిక వైకల్యం ఇతర సమస్యలున్న వారున్నారు.ఇప్పటి వరకు 3 లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేయగా వారిలో సుమారు 65 వేల మంది అనర్హులను గుర్తించారు. పది వేల మందికి వైకల్యం ఉన్నా.. పెన్షన్ పొందే స్థాయిలో శారీరక వైకల్యం లేదు.శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో అనర్హులుఅధికంగా ఉన్నట్లు గుర్తించారు. నెల్లూరు, అనంత పురం, కర్నూలు, తిరు పతి జిల్లాల్లో అనర్హులు పట్టుబడుతున్నారు.అంగవైకల్యం, మానసిక, ఈఎన్టీ సమస్యలున్న వారికి నవంబర్ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నెలకు రూ.15 వేల పెన్షన్ పొందే 24,091 మందిలో 7,256 మంది అనర్హులలను గతంలోనే గుర్తించారు. మిగిలిన 70% లో 31.29% మంది రూ.6వేల పెన్షన్‌కు మాత్రమే అర్హత ఉంది.తక్కువ వైకల్యం ఉన్న వారికి 40శాతానికి పైగా వైకల్యంగా నమోదు చేయడంతో వారికి రూ.6వేల పెన్షన్ లభిస్తోంది.

## వ్యాపారం మీది, పెట్టుబడి ప్రభుత్వానిది

నెల్లూరు, ఏప్రిల్ 30, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ఎక్కువ దృష్టి పెట్టింది. ప్రతి ఇంటికి వ్యాపారవేత్తలను సిద్ధం చేస్తానంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వం ఆ దిశగా చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ హామీలో భాగంగా ప్రభుత్వం కొత్తగా ఓ స్కీమ్ తీసుకొచ్చింది. దీని ద్వారా ఔత్సాహికులు సొంతగా వ్యాపారాలు చేసుకోవడమే కాకుండా పది మందికి పని కల్పించేందుకు వీలు అవుతుంది. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా ఔత్సాహికులకు లోన్ ఇచ్చే స్కీమ్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇందులో లోన్ తీసుకున్న వారంతా వ్యవసాయం, దాని అనుబంధ సంస్థలు, రవాణా, పరిశ్రమలు, సేవల రంగం, వ్యాపార రంగాల్లో నిలదొక్కుకునేలా ప్రయత్నాలు చేయవచ్చు. ఉపాధి పొందడమే కాకుండా తోటి వారికి కూడా పని కల్పించే అద్భుతమైన అవకాశానని ప్రభుత్వం కల్పిస్తోంది. ప్రస్తుతానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్‌లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మే పదో తేదీ వరకు అప్లై చేసుకోవడానికి గడువు ఇచ్చింది. ఇలా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ తీసుకొని 32 రకాల వ్యాపారాలు చేసుకోవచ్చు. ఇందులో కొన్నింటికి మినిమం అర్హత పెట్టారు. మరికొన్నింటికి అసలు ఎలాంటి విద్యార్హత లేకుండానే అప్పులు ఇవ్వబోతున్నారు. ఈ స్కీమ్ పొందాలంటే అర్హతలు ఏంటీ?ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే లోన్ పొందాలంటే లబ్ధిదారుడు ఏదైనా ాఅ కమ్యూనిటీకి చెందినవారై ఉండాలి. కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి. ఏపీకి చెందిన వ్యక్తులే ఈ స్కీమ్‌కు అర్హులు. లబ్ధిదారుడి వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (ఃఖఒ) వర్గంలో ఉండాలి.మొదటి లబ్ధిదారుడు వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రాథమిక వివరాలు నమోదు చేయాలి. అనంతరం యూజర్ ఐడి ఒ పాస్‌వర్డ్ వస్తుంది. యూజర్ ఐడి అంటే రిజిస్ట్రేషన్ కోసం ఇచ్చిన మొబైల్ నంబర్. పాస్‌వర్డ్ అంటే ఆ నెంబర్‌కు వచ్చే ాఖ దీని ఆధారంగా లాగిన్ అవ్వాలి. అనంతరం రెండో దశలో లబ్ధిదారుడు తన దరఖాస్తు పూర్తి చేయడానికి అడ్రస్, కులం, విద్యార్హతలు, పథకం వివరాలు పూర్తి చేసి స్కీమ్‌లోకి లాగిన్ అవ్వాలి. అప్లై చేసిన తర్వాత దరఖాస్తుదారుడు అప్లికేషన్ ప్రింట్ తీసుకోవాలి. ఎస్సీ కార్పొరేషన్ మూడు విభాగాల్లో రుణాలు ఇస్తుంది. మొదటి విభాగంలో ఉన్న వారికి రూ.3 లక్షలలోపు పెట్టుబడి వ్యయం యూనిట్లు అందజేస్తారు. రెండో విభాగంలో రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలలోపు వారికి పెట్టుబడి సాయం అందజేస్తారు. మూడో జాబితాలో రూ. పది లక్షలపైన ఆర్థిక సాయం చేస్తారు. మొదటి కేటగిరిలో లబ్ధిదారులకు ప్రభుత్వం 60 శాతం సాయం చేస్తుంది. బ్యాంకులు 35 శాతం రుణం ఇస్తాయి. ఐదు శాతం లబ్ధిదారులు వాటా పెట్టుకోవాల్సి ఉంటుంది. గరిష్టంగా ఈ కేటగిరిలో లక్ష రూపాయల వరకు సబ్సిడీ పొందవచ్చును. రెండో కేటగిరిలో ప్రభుత్వం నుంచి 40 శాతం సాయం అందనుంది. బ్యాంకులు 55 శాతం వరకు రుణాలు ఇస్తాయి. మిగిలిన ఐదు శాతం లబ్ధిదారులు పెట్టుబడి పెట్టుకోవాలి.

## సాకేకు ప్రమోషన్

అనంతపురం, ఏప్రిల్ 30, 2024 ఎన్నికల ఫలితాలతో డీలాపడిన వైసీపీలో పునరుత్తేజం తెచ్చేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో పదవుల భర్తీ చేపడుతున్నారు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మించాలని భావిస్తున్న వైఎస్ జగన్.. ఆ క్రమంలో పలు స్థానాలకు ఇంఛార్జులను, సమన్వయకర్తలను నియమిస్తున్నారు. తాజాగా శింగనమల నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ను.. వైఎస్ జగన్ నియమించారు. 2024 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి వీరాంజనేయులును వైఎస్ జగన్ బరిలో నిలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన జొన్నలగడ్డ పద్మావతిని కాదని.. వీరాంజనేయులను బరిలో దింపారు. టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసిన నేపథ్యం ఉన్న వీరాంజనేయులుకు టికెట్ ఇవ్వటం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ చేతిలో వీరాంజనేయులు ఓటమి పాలయ్యారు.అయితే తాజా రాజకీయ పరిస్థితుల్లో సాకే శైలజానాథ్‌ను శింగనమల వైసీపీ ఇంఛార్జిగా జగన్ నియమించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సాకే శైలజానాథ్ 2025 ఫిబ్రవరిలో వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి వైసీపీ తరుపున కూటమి ప్రభుత్వ విధానాలపై గళమెత్తుతున్నారు. తాజాగా ఆయనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తూ జగన్ నిర్ణయించుకోవడం విశేషం. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ద్వారా సాకే శైలజానాథ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. శింగనమల నుంచి 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా కూడా పనిచేశారు.అయితే రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి దిగజారింది. ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థులను కూడా బరిలో దింపలేని పరిస్థితికి చేరుకుంది. అయినప్పటికీ సాకే శైలజానాథ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. 2022లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా సాకే శైలజానాథ్ పనిచేశారు. అయితే 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు శైలజానాథ్ టీడీపీలో చేరతారనే ప్రచారం జరిగింది. జేసీ దివాకర్ రెడ్డిని కలవడంతో సాకే శైలజానాథ్ టీడీపీలో చేరబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శింగనమల నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో వైఎస్ జగన్‌ను కలిసిన సాకే శైలజానాథ్ వైసీపీలో చేరారు. ఇప్పుడు శింగనమల వైసీపీ ఇంఛార్జిగా నియమితులయ్యారు.

## అనంతపురంలో 'అమ్మ రాజీనామా' కథ..'

### పాపకు ఏమీ కాని ఓ తల్లి లేఖ

అనంతపురం , ఏప్రిల్ 30, అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి.అనంతపురంలోని విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కారాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి

### గోడకూలి ఎనిమిది మంది భక్తులు మృతి


సింహాచలం: విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. దీంతో శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆరు మృతదేహాలను విశాఖ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. మరో రెండు మృతదేహాలను శిథిలాల కింద గుర్తించారు.

# చుండ్రుతో జుట్టు ఊడిపోతుందా? అయితే ఈ హెయిర్ ప్యాక్ ట్రై చేయండి !



చుండ్రు అనేది ఒక సాధారణ సమస్య. ఇది జుట్టు కుదుళ్లపై చనిపోయిన చర్మ కణాలు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల వస్తుంది. ఇది దురద, చికాకు మరియు తెల్లటి పొలుసులుగా కనిపిస్తుంది. చుండ్రు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిల్లో ప్రధానంగా పొడి చర్మం, జిడ్డు చర్మ, మలాసేజియా అనే ఫంగస్, కొన్ని చర్మ వ్యాధులు (సోరియాసిస్, తామర), కొన్ని రసాయనాలకు గురికావడం వల్ల చుండ్రు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చుండ్రు ఎక్కువైతే జుట్టు సమస్య పెరుగుతుంది. తద్వారా ఎక్కువగా జుట్టు రాలే అవకాశం ఉంది. అయితే కొన్ని రకాల హెయిర్ ప్యాక్స్ ద్వారా చుండ్రు సమస్యలను తగ్గించుకోచ్చు. కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా హెయిర్ ప్యాక్ కోడిగుడ్డు తెల్లసొన , హెన్నా రెండూ జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. చుండ్రును తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. కోడిగుడ్డు తెల్లసొన ప్రోటీన్లకు గొప్ప మూలం. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది చర్మంపై అదనపు నూనెను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా ఒక సహజమైన కండీషనర్. ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. ఇది చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది, ఇది చుండ్రును నివారించడంలో సహాయపడుతుంది. హెన్నాలో యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి, ఇవి చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడతాయి. 'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" హెయిర్ ప్యాక్ ఎలా తయారు చేయాలి? ఈ హెయిర్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. మీకు కావలసిందల్లా కొన్ని సాధారణ పదార్థాలు: "ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!" ఖనీలివతీవట ఃఎ1 కోడిగుడ్డు తెల్లసొన 2 టేబుల్ స్పూన్ల హెన్నా పొడి 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం (ఐచ్ఛికం) కొద్దిగా నీరు తయారీ విధానం: ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్లసొన మరియు హెన్నా పొడి వేసి బాగా కలపండి. నిమ్మరసం వేసి మళ్ళీ కలపండి. నిమ్మరసం చుండ్రును తగ్గించడంలో సహాయపడుతుంది, కానీ ఇది జుట్టును పొడిగా కూడా చేస్తుంది. కాబట్టి మీకు పొడి జుట్టు ఉంటే, నిమ్మరసం వేయకపోవడమే మంచిది. పేస్ట్ చాలా చిక్కగా ఉంటే, కొద్దిగా నీరు వేసి కలపండి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు మరియు కుదుళ్లకు పట్టించండి. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. గోరువెచ్చని నీటితో మరియు తేలికపాటి షాంపూతో కడగండి. "రాత్రుళ్ళు అసలే నిద్రపోలేకపోతున్నారా? ఇలా చేస్తే మీకు సుఖమైన నిద్ర!" ఉత్తమ ఫలితాల కోసం, వారానికి ఒకసారి ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించండి. మీకు పొడి జుట్టు ఉంటే, హెయిర్ ప్యాక్‌లో కొద్దిగా ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె వేయవచ్చు. హెయిర్ ప్యాక్ వేసుకున్న తర్వాత మీ జుట్టును కనీసం 24 గంటల వరకు షాంపూ చేయవద్దు. మీకు హెన్నా అలర్జీ ఉంటే, ఈ హెయిర్ ప్యాక్ ఉపయోగించవద్దు. ఇతర చుండ్రు నివారణలు: కోడిగుడ్డు తెల్లసొన . హెన్నా హెయిర్ ప్యాక్‌తో పాటు, చుండ్రును తగ్గించడానికి మీరు ప్రయత్నించగల అనేక ఇతర నివారణలు ఉన్నాయి. వాటిల్లో టీ ట్రీ ఆయిల్ ఒకటి. టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది చుండ్రుకు కారణమయ్యే ఫంగస్‌ను చంపడానికి సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మం యొక్క జూఊ ను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. మెంతులలో యాంటీ ఫంగల్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. వేపలో యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ంటలవతీబితిబవఎవనిబి చుండ్రు ఒక సాధారణ సమస్య, కానీ దీనిని సులభంగా నివారించవచ్చు. పైన పేర్కొన్న నివారణలను ప్రయత్నించండి మరియు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోండి. మీకు తీవ్రమైన చుండ్రు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!



ఆర్థరైటిస్ తో బాధపడుతున్నారా? కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు ఉన్నా పెయిన్ కిల్లర్లు వేసుకుంటూ నిర్లక్ష్యం చేస్తున్నారా? అయితే అది ఏమాత్రం మంచిది కాదు. ఇక ఆర్థరైటిస్ ఉంటే శరీర భాగాలలో వాపు, నొప్పి దీర్ఘకాలికంగా కలుగుతుంది అనే విషయం ప్రతి ఒకరు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ ను నిర్లక్ష్యం చేయటం డేంజర్ అని తెలుసుకోవాలి. ఆర్థరైటిస్ తో కంటి సమస్యలు ఆర్థరైటిస్ ప్రధానంగా చేతులు, కాళ్లు, మణికట్టు, పాదాలు వంటి శరీరంలోని కీళ్ళను ప్రభావితం చేస్తుందని చాలామంది భావిస్తారు. కానీ కొన్నిసార్లు ఇది కళ్ళతో సహా ఇతర శరీర భాగాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ కళ్ళను చాలా దారుణంగా ప్రభావితం చేస్తుంది. ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి సమస్యలను కూడా ఎదుర్కొంటారు. ఇది ఎముకల చివరలను కప్పి ఉంచే బంధన కణజాలాన్ని దెబ్బతీస్తుంది. "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" ఆర్థరైటిస్ తో డ్రై ఐ సమస్య ఈ బంధన కణజాలం ఎక్కువగా కొలాజిన్ అనే పదార్థంతో తయారవుతుంది. ఇక ఆర్థరైటిస్ తో బాధపడుతున్న వారు చాలామంది కళ్ళు పొడిబారుతున్న సమస్యలను ఎదుర్కొంటారు. ఇది పురుషులతో పోల్చుకుంటే మహిళల్లోనే ఎక్కువగా ఉంటుంది. దీనిని చికిత్స చేయకుండా వదిలేస్తే డ్రై ఐ సమస్య అసౌకర్యంగా ఉండటమే కాకుండా ఇన్ఫెక్షన్లు మరియు కార్నియల్ మచ్చలకు దారితీస్తుంది. ఆర్థరైటిస్ ను కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చెయ్యొద్దు ఆర్థరైటిస్ తో బాధపడే వారిలో కళ్ళ వాపు విపరీతమైన నొప్పి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఇది దృష్టి సమస్యలకు దారితీస్తుంది. తీవ్రమైన కంటినొప్పిని కలిగిస్తుంది. వెలుగును చూడలేనంత సున్నితంగా కంటిని మారుస్తుంది. కాబట్టి ఆర్థరైటిస్ తో బాధపడేవారు కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ఒక్కోసారి ఆర్థరైటిస్ కారణంగా గ్లోకోమా సమస్యతో కూడా బాధపడే ప్రమాదం ఉంటుంది. చూపు కోల్పోయే ప్రమాదం.. తస్మాత్ జాగ్రత్త కంటిపైన విపరీతమైన ఒత్తిడి పెరిగి కంటి నరాలు దెబ్బతింటాయి. ఆప్టిక్ నరాలు దెబ్బ తినడం వల్ల దృష్టి నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. ఒక్కోసారి చూపు కోల్పోయే ప్రమాదం వస్తుంది. కనుక ఆర్థరైటిస్ బాధితులు కళ్ళ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. నేత్ర వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవడం మాత్రమే కాకుండా ఆర్థరైటిస్ ను కంట్రోల్ చేయడానికి తప్పనిసరిగా మందులు వాడాలి.

# ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!

ప్రతిరోజు మనం కచ్చితంగా స్నానం చేయాల్సిందే. ఎక్కడెక్కడో తిరిగివస్తాం. దీంతో దుమ్ము, ధూళి శరీరానికి అతుక్కుపోతాయి. చాలామంది రాత్రివేళ స్నానం చేయకుండా నిద్రపోతారు. కచ్చితంగా రెండుపూటలా స్నానం చేస్తేనే మంచి ఆరోగ్యం మన సొంతమవుతుంది. స్నానానికి సుబ్బ తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు. నబ్బుతోనే అందరూ స్నానం చేస్తుంటారు. ఎక్కడో మారుమూల పల్లెటూళ్లోను, ఇంకెక్కడో సున్నిపిండితో, శనగపిండితో, ఆయుర్వేద మూలికలతో తయారుచేసినవాటితో స్నానం చేసేవారు ఉంటారు. సబ్బుతో స్నానం చేయడంవల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం. కలిగే నష్టాలు సబ్బు మన రోజువారి జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది చర్మాన్ని శుభ్రపరచి, బ్యాక్టీరియాను తొలగించడానికి సహాయపడుతుంది. అయితే, అతిగా సబ్బు వాడటం వల్ల చర్మం పొడిబారడం, చికాకు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చర్మం పొడిబారడం... సబ్బు చర్మంపై ఉన్న సహజ నూనెలను తొలగించడం వల్ల చర్మం పొడిబారి, దురద రావడం, చిటకలు రావడం జరుగుతుంది. చర్మం జూఊ స్థాయిలో మార్పు... సబ్బు చర్మం జూఊ స్థాయిని మారుస్తుంది. ఇది చర్మం రక్షణ కవచాన్ని దెబ్బతీసి, బ్యాక్టీరియా సంక్రమణకు దారితీస్తుంది. ఎక్జిమా, చర్మం అలర్జీలు... కొంతమందికి సబ్బులోని రసాయనాల పట్ల అలర్జీ ఉంటుంది. ఇది ఎక్జిమా, చర్మం ఎర్రబడటం, దురద వంటి సమస్యలకు దారితీస్తుంది "ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" చర్మం ముడతలు పడుతుంది చర్మం ముడతలు పడటం... అధికంగా సబ్బు వాడటం వల్ల చర్మం ముడతలు పడే ప్రక్రియ వేగంగా జరుగుతుంది. చర్మం సహజ రక్షణ కవచం దెబ్బతింటుంది... చర్మంపై ఉండే సహజ నూనెలు, బ్యాక్టీరియా చర్మాన్ని రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సబ్బు వాడటం వల్ల ఈ రక్షణ కవచం దెబ్బతింటుంది. మృదువైన సబ్బును ఎంచుకోండి... కఠినమైన సబ్బుల కంటే మృదువైన సబ్బులు చర్మానికి హాని కలిగించవు. జూఊ బ్యాలెన్స్ సబ్బును ఎంచుకోండి... చర్మం జూఊ స్థాయిని కాపాడే సబ్బులను ఎంచుకోవాలి. పారబెన్స్, సల్ఫేట్స్ లేని సబ్బులను ఎంచుకోకపోతే వీటిల్లో ఉండే రసాయనాలు చర్మానికి హాని కలిగిస్తాయి. సహజ సబ్బులను ఎంచుకోండి... ఆవాలు, వేప, కలబంద వంటి సహజ పదార్థాలతో తయారైన సబ్బులు చర్మానికి మంచివి. ఎప్పుడు సబ్బు వాడకూడదంటే.. చర్మం చాలా పొడిగా ఉన్నప్పుడు... పొడి చర్మం ఉన్నవారు రోజుకు ఒకసారి మాత్రమే సబ్బు వాడాలి. చర్మంపై ఏదైనా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు... ఇన్ఫెక్షన్ ఉన్న చర్మంపై సబ్బు వాడటం వల్ల ఇన్ఫెక్షన్ మరింత తీవ్రమవుతుంది. చర్మం చాలా సున్నితంగా ఉన్నప్పుడు... సున్నితమైన చర్మం ఉన్నవారు సబ్బు బదులు క్లెన్సర్‌లను వాడాలి. సబ్బు మన శరీరాన్ని శుభ్రపరచడానికి ఉపయోగపడుతుంది అయితే, అతిగా వాడటం వల్ల చర్మానికి హాని కలిగిస్తుంది. కాబట్టి, సబ్బును జాగ్రత్తగా ఎంచుకుని, తగిన మోతాదులో వాడాలి. చర్మ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే, చర్మ వైద్యునిని సంప్రదించడం ఉత్తమం.



# అన్నం తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగుతున్నారా? ఇది తెలుసుకోండి!

మనిషి శరీరానికి మంచినీరు ఎంతో అవసరం. ఆహారం లేకపోయినా జీవించవచ్చుకానీ నీరు లేకుండా జీవించలేం. అందుకే మంచినీటికి అంత ప్రాధాన్యత. ఇప్పటికీ మంచినీటి కోసమే దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా నీటికోసమే యుద్ధాలు జరగబోతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కనీసం ప్రతిరోజు 8 గ్లాసుల నీరు లేదంటే 3 నుంచి 4 లీటర్ల మంచినీరు తాగుతుండాలని వైద్యులు చెబుతుంటారు. భోజనం చేసే సమయంలో ఎక్కువమంది మంచినీరు తాగుతుంటారు. అందులోను చాలా ఎక్కువగా తాగుతుంటారు. మరికొందరు తిన్న వెంటనే తాగుతారు. వాస్తవానికి ఇలా తాగకూడదు. ఈ రెండూ తప్పుడు నిర్ణయాలే. ఇలా తాగాలని ఏ వైద్యులు చెప్పలేదు. తినేటప్పుడు, తిన్న తర్వాత మంచినీరు తాగడంవల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటిగురించి తెలుసుకుందాం. తినేటప్పుడు నీరు తాగితే ఏమవుతుంది? జీర్ణక్రియ మందగిస్తుంది... నీరు జీర్ణరసాలను పలుచన చేస్తుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. పోషకాలు శోషణం తగ్గుతుంది... జీర్ణం సరిగా జరగకపోతే ఆహారంలోని పోషకాలు శరీరంలోకి సరిగ్గా అవసోషణ అవవు. కడుపు ఉబ్బరం, గ్యాస్... నీరు జీర్ణవ్యవస్థలోని వాయువులను పెంచి కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు దారితీస్తుంది. ఎసిడిటీ... కొంతమందికి ఎసిడిటీ సమస్య మరింత తీవ్రమవుతుంది. ఇ'ఇష్టంగా బిస్కెట్లు తింటున్నారా? ఇవి తెలుసుకోండి..!!" నీరు ఎప్పుడు తాగాలంటే? భోజనానికి 30 నిమిషాల ముందు... భోజనానికి 30 నిమిషాల ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భోజనం తర్వాత 30 నిమిషాల తర్వాత... భోజనం పూర్తయిన తర్వాత కనీసం 30 నిమిషాల వ్యవధి ఉండాలి. ఆ తర్వాతే నీరు తాగాలి. కొన్ని రకాల ఆహారాలను తిన్న తర్వాత వెంటనే నీరు తాగడం వల్ల ఎక్కువ సమస్యలు ఉండవు. ఒకేసారి ఎక్కువ నీరు తాగకూడదు. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఆ ప్రకారం మంచినీరు తీసుకోవాలి. అన్నం తినేటప్పుడు లేదా తిన్న వెంటనే నీరు తాగడం ఆరోగ్యకరమైన అలవాటు కాదు. జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి, పోషకాలు సరిగ్గా శోషణ అవ్వడానికి భోజనానికి ముందు లేదా తర్వాత కొంత సమయం తీసుకొని నీరు తాగడం మంచిది.



# రోజూ నాలుగు ఈ ఆకులు తినండి.. మీ ఆరోగ్యంలో గొప్ప మ్యాజిక్ చూస్తారు.!

పుదీనా ఒక సుగంధ భరితమైన, బహుళ ప్రయోజనకరమైన మొక్క దీనిని వంటలలో, టీలలో, అనేక ఇతర ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. పుదీనాలో అనేక పోషకాలు , ఔషధ గుణాలు ఉన్నాయి, ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. తరచూ పుదీనాను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పుదీనా ఆరోగ్య ప్రయోజనాలు: పుదీనా జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం, కడుపు నొప్పిని తగ్గిస్తుంది. పుదీనాలోని మెంథాల్ అనే సమ్మేళనం జీర్ణశయాంతర కండరాలను సడలించడం ద్వారా జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల వికారం, వాంతులను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రయాణ సమయంలో వచ్చే వికారం , గర్భిణీ స్త్రీలలో ఉదయం వేళ వచ్చే వికారం కోసం ఇది ఒక సహజ నివారణగా ఉపయోగపడుతుంది. పుదీనా నోటి దుర్వాసనను పోగొడుతుంది. చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అందుకే దీనిని టూత్‌పేస్ట్‌లు, మౌత్ వాష్‌లలో ఉపయోగిస్తారు. ంశ్రీబనీ ఖీవజీట "కళ్ళవాపు, నొప్పి... ఆర్థరైటిస్ తో సంబంధం!" పుదీనాలోని మెంథాల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా నూనెను నుదిటిపై రాసుకుంటే తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. పుదీనా శ్వాసకోశ సమస్యలైన జలుబు, దగ్గు, ఆస్తమా మరియు బ్రోన్కైటిస్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది శ్వాసనాళాలను తెరిచి శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. పుదీనాలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పుదీనా యొక్క సువాసన ఒత్తిడిని మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా టీ తాగడం లేదా పుదీనా నూనెను ఉపయోగించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. పుదీనా చర్మానికి కూడా చాలా మంచిది. ఇది మొటిమలు, మచ్చలు మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనాలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. దీనిని తరచూ తీసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా , ఆకలిని నియంత్రించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది . కొన్ని అధ్యయనాల ప్రకారం, పుదీనా జ్ఞాపకశక్తిని , మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. "ఈ రాశులు 10 రోజుల్లో ధనవంతులవుతారు... మాట తప్పనన్న శుక్రాచార్యులు" పుదీనాను ఎలా తీసుకోవాలి? పుదీనా ఆకులను వేడి నీటిలో వేసి టీ తయారు చేసుకోవచ్చు.




# హిట్ 3 లైఫ్ లేకుండా చేయకూడదంటే..?



: డైరెక్టర్ గా ఛాన్స్ వచ్చింది అంటే తమలోని టాలెంట్ ని ప్రూవ్ చేసుకోవాలని ప్రతి ఒక్కరు ట్రై చేస్తారు. రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా క్రైం థ్రిల్లర్ తో తన సత్తా చాటాలని చూస్తున్నాడు డైరెక్టర్ శైలేష్ కొలను. అతను చేసిన హిట్ 1, 2 సినిమాలు సక్సెస్ అయ్యాయి. హిట్ యూనివర్స్ లో హిట్ థర్డ్ కేస్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఐతే హిట్ 2 తర్వాత డైరెక్టర్ శైలేష్ విక్టరీ వెంకటేష్ తో సైంధవ్ అనే సినిమా చేశాడు. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉండగా అది కాస్త డిజాస్టర్ అయ్యింది. సంస్కృతం శైలేష్ సైంధవ్ ని ఒక మిషన్ లా కంప్లీట్ చేశాడు. సినిమా టెక్నికల్ గా హై స్టాండర్డ్స్ లో ఉంటుంది. కానీ ఆడియన్స్ కి కావాల్సిన ఎమోషన్ ని పట్టుకోలేకపోయాడు. అందుకే ఆ సినిమా మిస్ ఫైర్ అయ్యింది. ఐతే ఫ్లాప్ పడిన డైరెక్టర్ కి మరో ఛాన్స్ రావడం చాలా కష్టం. కానీ సైంధవ్ ఫ్లాప్ పడ్డా కూడా నాని హిట్ సీక్వెన్స్ కి ఛాన్స్ ఇచ్చాడు. హిట్ 3 సినిమాలో నాని నటించడం కూడా ప్లస్ పాయింటే అని చెప్పొచ్చు. హిట్ 3 సినిమాతో శైలేష్ కచ్చితంగా తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. ఇది అతని కెరీర్ ని డిసైడ్ చేసే సినిమా అని కూడా చెప్పొచ్చు. ఎందుకంటే ఒక డిజాస్టర్ తర్వాత ఎలా లేదన్నా మూడు నాలుగేళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది. కానీ శైలేష్ కి సైంధవ్ ఫ్లాప్ పడినా కూడా వెంటనే నాని హిట్ 3 ఛాన్స్ ఇచ్చాడు. ఐతే హిట్ ఫ్రాంచైజీలో భాగంగా వస్తున్న హిట్ 3 మీద అంచనాలైతే భారీగా ఉన్నాయి. ఈ సినిమా విషయంలో మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. శైలేష్ కూడా హిట్ యూనివర్స్ ని పర్ఫెక్ట్ ప్లానింగ్ తో చేస్తూ వస్తున్నాడు. మరి హిట్ 3 శైలేష్ కి సక్సెస్ అందిస్తుందా. ఆ డైరెక్టర్ మళ్లీ మళ్లీ సినిమాలు తీసేలా పుష్ చేస్తుందా అన్నది చూడాలి. హిట్ 3 కాదు హిట్ ఫ్రాంచైజీలు భారీ ఐడియాలు ఉన్నట్టు తెలుస్తుంది. అంతేకాదు చివరి భాగంలో హిట్ హీరోలంతా కూడా కనిపించేలా శైలేష్ ప్లానింగ్ ఉందని తెలుస్తుంది.

# ఎన్టీఆర్-నీల్ మూవీ మరో క్రేజీ రూమర్‌తో భారీ హైప్



అభిమానులతో పాటు, పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రశాంత్ నీల్ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయింది. ఇటీవలే ఎన్టీఆర్ షూటింగ్‌లో జాయిన్ అయిన విషయం తెల్సిందే. కర్ణాటకలో భారీ సెట్ నిర్మించిన ప్రశాంత్ నీల్ మెజార్టీ షూటింగ్ పార్ట్‌ను అక్కడే చేయబ ోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ఒక ప్రత్యేక పాట ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఆ పాట కోసం ప్రముఖ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవ కాశాలు ఉన్నాయని చాలా రోజులుగా సినీ వర్గాల్లో, మీడియా సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. సంస్కృతం నేషనల్ క్రష్ రష్మిక మందన్నను ఎన్టీఆర్-నీల్ మూవీలో భాగం చేసేందుకు గాను ప్రయత్నాలు జరుగ ుతున్నాయని పుకార్లు షికార్లు చేస్తు న్నాయి. శ్రీవల్లిగా రష్మిక మంద నకి వచ్చిన క్రేజ్ ఏంటో అంద రికీ తెలిసి ందే. అలాంటి హీరోయిన్ ఇప్పుడు ఎన్టీఆర్-నీల్ కాంబో మూవీలో నటిం చడం ద్వారా కచ్చిత ంగా సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకా శాలు ఉన్నాయి. అది స్పెషల్ సాంగ్ అయినా కచ్చితంగా ఇప్పటికే ఉన్న అంచనాలు పెంచడం ఖాయం. ఈమధ్య కాలంలో స్టార్ హీరోయిన్స్ ఐటెం సాంగ్స్ మంచి ఆధరణ దక్కి ంచుకుంటున్నాయి. అంతే కాకుండా సినిమాకు అదనపు హైప్‌ను తీసుకు వస్తున్నాయి. అందుకే ఈ సినిమాలో రష్మిక మందన్నతో ఐటెం సాంగ్ చేయించాలని మేకర్స్ భావిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న రష్మిక మందన్న ప్రస్తుతం పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తోంది. అయినా కూడా ప్రశాంత్ నీల్ వంటి స్టార్ దర్శకుడు అడిగితే ఎన్టీఆర్ వంటి సూపర్ స్టార్‌తో కలిసి ఐటెం సాంగ్ చేసేందుకు రష్మిక మందన్న నో చెప్పే అవకాశం లేదని కొందరు అంటున్నారు. ఇప్పటి వరకు ఈ విషయం పుకారుగానే ప్రచారం జరుగుతోంది. మేకర్స్ లో ఆలోచన అనేది లేకుండా ఇలాంటి పుకారు వచ్చే అవకాశం లేదు. కనుక మేకర్స్ ఏదో ఒక సమయంలో ఐటెం సాంగ్‌ను రష్మిక మందన్నతో చేయిస్తే బాగుంటుందని అనుకుని ఉంటారు, మొదలైంది. ఇప్పటి వరకు ఆ విషయమై మేకర్స్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ప్రస్తుతానికి జరుగుతున్న ప్రచారం కారణంగా సినిమాకు మంచి హైప్ క్రియేట్ అవుతుంది. కేజీఎఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పైగా రష్మిక మందన్న వంటి స్టార్ హీరోయిన్ ఐటెం సాంగ్ చేస్తే అది అదనపు హైప్‌ను క్రియేట్ చేస్తుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీలో రష్మిక మందన్న ఐటెం సాంగ్ చేయాలని చాలా మంది సినీ అభిమానులు ముఖ్యంగా ఎన్టీఆర్ అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. ఈ విషయమై ఎప్పుడు అధికారిక ప్రకటన వస్తుందో చూడాలి. ఎన్టీఆర్-నీల్ కాంబో మూవీ 2026 సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి

# గీతా ఆర్ట్స్ రేంజ్ పెంచేలా అల్లు అరవింద్ బిగ్ ప్లాన్

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన నిర్మాణ సంస్థల్లో గీతా ఆర్ట్స్ ఒకటి. ఈ బ్యానర్ ద్వారా ఎన్నో సూపర్ హిట్ సినిమాలు తెలుగు ప్రేక్షకులకు అందాయి. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగులు వేస్తున్నారు. గత కొన్నేళ్లుగా కేవలం స్టార్ హీరోలతో మాత్రమే కాదు, యువతర నటులతో కూడిన కొత్త తరహా చిత్రాలపై కూడా దృష్టి పెడుతున్నారు. ఉం2 పిక్చర్స్ పేరుతో మరో విభాగాన్ని ప్రారంభించి, అక్కడ యువ నటులతో వరుసగా సినిమాలు నిర్మిస్తున్నారు. రీసెంట్ గా 'సింగిల్' అనే మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా అల్లు అరవింద్ పలు ఆసక్తికర కామెంట్స్ చేశారు. శ్రీ విష్ణు హీరోగా నటిస్తున్న ఈ సినిమా మే 9న విడుదలకు సిద్ధమవుతుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అల్లు అరవింద్, గీతా ఆర్ట్స్‌కు సంబంధించి వచ్చే ఐదు సంవత్సరాల ప్రణాళిక ఇప్పటికే సిద్ధమైందని స్పష్టం చేశారు. సంస్కృతం ఎలాంటి గందరగోళం లేకుండా, క్లియర్ గైడ్‌లైన్‌తో సంస్థ ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ ఈవెంట్ సందర్భంగా ఇటీవల వినిపించిన ఓ పుకారుకు ముగింపు పలికారు. బన్నీ వాసు గీతా కంపౌండ్ నుంచి బయటకు వెళ్లిపోతున్నారని వచ్చిన వార్తలపై స్పందిస్తూ, అల్లు అరవింద్ స్పష్టం చేశారు. "బన్నీ వాసు, నా కోడలు విద్యా కొప్పినీడి ఇద్దరూ గీతా ఆర్ట్స్‌కు రెండు కళ్ళు లాంటి వారు. వాళ్లిద్దరిని విడిగా ఊహించలేం," అంటూ ఫేక్ రూమర్స్ చెక్ పెట్టారు. ఇందులో ఆయన గీతా టీమ్‌పై ఉన్న నమ్మకాన్ని చూపించారు. వద్ద బోయపాటి శ్రీను లాంటి దర్శకులకు అడ్వాన్స్‌లు ఇచ్చారని, రానున్న రోజుల్లో పెద్ద బడ్జెట్ ప్రాజెక్టులతో పాటు మీడియం రేంజ్ సినిమాలూ లైన్‌లో ఉ న్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన దర్శకులతో పాటు, కొత్త దర్శకులను అవకాశాలు ఇవ్వాలని అల్లు అరవింద్ నిర్ణయించారు. ఈ వ్యూహంతోనే సంస్థ మరింత విస్తృతమైన నిర్మాణ బాధ్యతలు చేపట్టనుంది. 'సింగిల్' ట్రైలర్‌కు వచ్చిన స్పందనను చూసిన అల్లు అరవింద్ చాలా సంతోషంగా ఉన్నారు. సినిమాను మిగిలిన ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతకు కనెక్ట్ అయ్యేలా రూపొందించిన విధానం నచ్చినట్లు తెలుస్తోంది. అలాంటి మంచి సినిమాలకు బాసటగా నిలిచే గీతా ఆర్ట్స్ వ్యూహాత్మక ప్రణాళికతో, రాబోయే రోజుల్లో కూడా మినిమమ్ గ్యారెంటీ బ్యానర్‌గా నిలిచే అవకాశముంది.





# సతీ సమేతంగా సూపర్ స్టార్

తమిళ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ తాజాగా ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డును అందుకునేందుకు గాను అజిత్ కుటుంబంతో కలిసి ఢిల్లీ వెళ్లారు. భార్య షాలినితో పాటు ఇద్దరు పిల్లలతో అజిత్ చెన్నై ఎయిర్ పోర్ట్‌లో కనిపించాడు. ఆ సమయంలో తీసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. అజిత్ స్టైలిష్ లుక్‌కి అంతా ఫిదా అయ్యారు. సాధారణంగా మాసిన గడ్డం, తెల్ల జుట్టు ఉండే అజిత్ ఈసారి చాలా స్పెషల్ గా ఇరవై ఏళ్లు తగ్గి మరీ కనిపించాడు అంటూ అభిమానులు ఆ ఫోటోలను తెగ షేర్ చేశారు. అభిమానులతో పాటు నెటిజన్స్ నుంచి ఆ ఫోటోలకు మంచి స్పందన వచ్చిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ సమయంలో లేదా ఏదైనా ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న సమయంలో అజిత్ చాలా సింపుల్‌గా, ఓల్డ్ లుక్‌లో కనిపిస్తూ ఉంటాడు. కానీ ఈసారి మాత్రం ఆయన స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్ అందుకునేందుకు గాను గతంలో ఎప్పుడూ లేని విధంగా స్టైలిష్ లుక్‌తో బయట అజిత్ కుమార్ కనిపించారు. అవార్డు వేడుక తర్వాత అజిత్ భార్య షాలినితో తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాతో షేర్ చేశారు. షాలిని ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. ఆకట్టుకునే విధంగా ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. సాదారణంగానే అజిత్ ఏదైనా ఫోటో సోషల్ మీడియాలో షేర్ అయితే తెగ ట్రెండ్ కావడం మనం చూస్తూ ఉంటాం. అలాంటి ఇలా స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో పాటు, అంతకు మించి అన్నట్లుగా షాలిని మేడంతో ఉండటంతో అభిమానులు ఫోటోలను నిమిషాల వ్యవదిలోనే వైరల్ చేశారు. అజిత్, షాలిని ఫోటోలు ఎప్పుడు వచ్చినా వైరల్ అవుతూ ఉ ంటాయి. తాజాగా మరోసారి ఈ ఫోటోలతో ఈ స్టార్ కపుల్ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే అజిత్ కుమార్ చాలా అరుదుగా మాత్రమే ఇలా షాలినితో కలిసి సమయం గడుపుతూ ఉంటారు. తాజాగా ఢిల్లీకి ఫ్యామిలీతో వెళ్లడంతో ఇలా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. బ్లాక్ అండ్ బ్లాక్ సూట్‌లో అజిత్ లుక్ అదిరి పోయింది, ఆయనకు ఏమాత్రం తగ్గకుండా షాలిని చీర కట్టు సైతం చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరిదీ అద్భుతమైన జోడీ అంటూ చాలా మంది అంటూ ఉంటారు. మరోసారి ఇది నిరూపితం అయ్యింది. ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అజిత్ తాజాగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ వారు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో నిర్మించారు. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.200 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. అజిత్ కొత్త సినిమాను సైతం అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలోనే చేసే విధంగా ప్లాన్ చేస్తున్నాడట. ఆ విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



## వైఎస్ షర్మిలా రెడ్డిని అడ్డుకున్నచ పోలీసులు



విజయవాడ,నన్నెందుకు హౌజ్ అరెస్ట్ చేశారో సమాధానం చెప్పాలి. ఒక పార్టీ అధ్యక్షురాలి మీద ఈ జులుం ఏంటని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. చంద్రబాబు గారు, హోం మంత్రి అనిత గారు సమాధానం చెప్పాలి. మరావతి మన రాజధాని. రాజధాని ఎలా ఉందో చూడటం తప్పా ? అమరావతి మీద రీసెర్చ్ చేయాలని అనుకోవడం తప్పా ? అమరావతి క్యాపిటల్ కమిటీ ఒక కాంగ్రెస్ పార్టీ నుంచి వేశాం. కమిటీ తరుపున అమరావతి విజిటి చేద్దాం అనుకున్నాం. ఒక కమిటీ వేస్తేనే మీకు ఇంత భయమా? అమరావతి రాజధాని లో ఏం దాచాలని అనుకుంటున్నారు? పార్టీ ఆఫీసుకి వెళ్ళి అక్కడ యాక్షన్ ప్లాన్ డిస్కస్ చేద్దాం అనుకున్నామని అన్నారు. పార్టీ ఆఫీసుకి వెళ్లడానికి ఆడుకోవడం ఎంత వరకు న్యాయం ఈ నెల 2 న మోడీ వస్తున్నాడు. మోడీ నీ డిమాండ్ చేయాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. వాటి మీద మాట్లాడే హక్కు మాకు లేదా ఇదేనా కూటమి వైఖరి నా నా ఇంటి ముందు ఇంత సెక్యూరిటీ ఎందుకు నేను లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం సృష్టించడం లేదు. రాజధాని కి అన్యాయం చేసింది ఎవరు మేము కమిటీ వేసుకుంటేనే మీకు భయం ఎందుకు మేము ప్రొటెస్ట్ చేయాలని అనుకుంటే చంపేస్తారా దేనికి వాడుతున్నారు పోలీస్ వ్యవస్థను ? పోలీసులతో మీరు గులాం గిరి చేయాలని అనుకుంటున్నారా. నా మీద ఇంటి వద్ద పోలీసులు చేయి వేశారు. ఇదేనా మహిళలను ట్రీట్ చేసే విధానం. ధర్నాలు,ప్రొటెస్ట్ చేసే హక్కు నాకు లేదా ? మీరు నియంతలు కాదు గుర్తు పెట్టుకోండి. ఇప్పటికే మహిళల మీద అత్యాచారాల్లో రాష్ట్రం 3 వ స్థానం లో ఉంది. ఇలాంటి అంశాల మీద మీరు ఫోకస్ చేయండని అన్నారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విజయవాడ, సింహాచలం ఘటన వివరాలను పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిజరూప దర్శనానికి విచ్చేసిన భక్తులు అనుకొని ప్రకృతి వైపరీత్యానికి గురై మృతి చెందడం ఒక దురదృష్టకరమైన సంఘటన... ప్రకృతి వైపరీత్యం వలన జరిగిన విపత్తని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ మంత్రులు అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర హోం మంత్రి అనిత ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హుటాహుటిన ఘటన జరిగిన స్థలానికి పంపడం జరిగింది. ఉదయం రెండు గంటలకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. అదే సమయంలో భారీ ఈదురు గాలులతో భారీ వర్షం కురవడం జరిగింది. కొండలపై నుంచి భారీగా వర్షం నీరు చేరడంతో ప్రహరీ గోడ కింద ఉన్నటువంటి మట్టి అంతా కరిగి కొత్తగా కట్టినటువంటి ప్రహరీ గోడ కూలింది. అనేక ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం నుంచి ప్రసాదం స్కీం కింద ఆలయాల అభివృద్ధి నిర్మాణం జరుగుతుంది ఒకవైపు శ్రీశైలం, మరోవైపు కనకదుర్గమ్మ ఆలయం కొన్ని అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద పూర్తయ్యాయి. సింహాచలంలో కూడా కొంతమేర ఆలయ అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద ప్రారంభమయ్యాయి. అటు పర్యాటక రంగం, ఇటు దేవాదాయ శాఖ పరివేక్షణలో ఈ నిర్మాణ పనులు జరుగుతాయి. సింహాచలంలో జరిగే చందనోత్సవం ప్రభుత్వ పండుగగా గుర్తించాం. దేవాదాయ శాఖ మంత్రిగా నేను, రెవిన్యూ శాఖ మంత్రి, హోం మంత్రి, అనువంశిక ధర్మకర్తగా అశోక్ గజపతిరాజు దాదాపు రెండు నెలల నుంచి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యం తో దాదాపు 7 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఘటనపై పూర్తి విచారణ చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు.

## చంద్రబాబు హయాంలోనే ఆలయాల వద్ద అపశృతులు : లక్ష్మీపార్వతి ఆరోపణలు

అమరావతి : తిరుపతిలో జరిగిన తొక్కిసలాటను మరవకముందే సింహాచలంలో ) గోడ కూలి ఎనిమిది మంది మృత్యువాత పడడం బాధకరమని వైసీపీ ఏపీ అధికార ప్రతినిధ లక్ష్మీపార్వతి అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు సమయంలోనే గోదావరి పుష్కరాల తొక్కిసలాట, తిరుపతిలో తొక్కిసలాట, గోవుల మృతి, నేడు సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తుల మృతి చనిపోయారని విమర్శించారు.విశాఖ జిల్లా సింహాచలం అప్పన్నస్వామి ఆలయం వద్ద వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అడుగుపెట్టిన నాటి నుంచి ఇలాంటి అపశృతులే జరుగుతున్నాయని ,అర్హత లేని వాళ్లు అందలం ఎక్కితే ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటాయని ఆరోపించారు. తిరుపతి ఆలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు దుర్మణం చెందారని అన్నారు.సింహాచలంలో ఉత్సవాల వేళ మూడు రోజుల ముందుగా గోడను కట్టడమేమిటీ అని నిలదీశారు. 2014లో 40 ఆలయాలను కూలగొట్టించింది చంద్రబాబే నని విమర్శించారు. దేవుడి పేరుతో అక్రమాలు, అన్యాయాలు చేస్తున్నారని ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఇలాంటి ఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని మండిపడ్డారు. తిరుపతి లడ్డూని రాజకీయాలకు వాడుకుని మహాపాపం చేశారని విమర్శించారు. వైఎస్ జగన్ కుల మతాలకు అతీతంగా పాలన అందించారని పేర్కొన్నారు. సింహాచలంలో మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

# నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా జీవించాలి

అనంతపురం(విజయ సారథి):నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస పిలుపునిచ్చారు. బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పౌరహక్కుల దినోత్సవం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు, పోలీసు వారు పాల్గొంటారన్నారు. గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది నేరుగా మాట్లాడుకోవాల్సిన అంశమని, రాజ్యాంగం చెప్పినటువంటిది గ్రామగ్రామాన, వార్డుల్లో అదే జరుగుతోందా, అలా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారిగా, మండల వారీగా కేసుల వివరాలు సేకరించి ఏ మండలంలో ఎక్కువ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయో ఆ మండలానికి తాను, జిల్లా ఎస్పీ వెళ్లడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామానికి వెళ్లి ఎందువల్ల అక్కడ గొడవలు జరుగుతున్నాయనేది మాట్లాడుకుందామని, గ్రామంలో రచ్చబండపై తాము కూర్చుంటామని, అధికారికంగా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే తాము చేస్తామని, లేదా పెద్దవాళ్లు మాట్లాడుకోగలిగి సమస్యలు పరిష్కరించుకుంటారా అంటే అది చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకుందన్నారు. ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండాలన్నారు. గ్రామంలో వివిధ కులాల నమ్మకాలను గౌరవిస్తూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం చేయాలని ఆర్డీఓకు సూచించారు. చనిపోయిన వారికి స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని, అలాంటిది జిల్లాలో ఎక్కడ ఉండకూడదని, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందుకోసం పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఎస్సిలు, ఎస్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. గ్రామస్తులు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను తహసిల్దార్ కు అందించాలని, తహసిల్దార్ తనకు అందిస్తారని, ప్రతి ఒక్క అర్జీని చదివి వాటి పరిష్కారంపై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, అర్జీలు మళ్ళీ ఈ ఆఫీసులో నమోదై సంబంధిత అధికారికి వెళ్తాయని, వాటిని తప్పనిసరిగా పరిష్కారం చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు భూమి సమస్యలు పరిష్కారం చేద్దామనుకుంటే ఖచ్చితంగా పరిష్కారం చేయగలుగుతారని, భూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తున్నామని, రెవెన్యూ అధికారులు ఆ దిశలోనే పనిచేస్తున్నారన్నారు. వెనుకబడిన కులానికి సంబంధించిన వారు చదవడానికి ఆర్థిక స్తోమత లేకపోతే వారికి అనంత ఆణిముత్యాలు కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందిస్తామని, నైపుణ్యం ఉన్నవారు ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సెల్ కు ప్రత్యేక డిఎస్పిని నియమించాలని కోరారు. పౌర హక్కులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న మాట్లాడుతూ గ్రామంలో కులమతాలు పాటించకుండా అందరూ కలిసి శాంతిని కాపాడాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఎస్సీ, ఎస్టీలకు సమానంగా పాటించాలని, ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని, స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్డీఓ కేశవనాయుడు మాట్లాడుతూ గ్రామంలో కొన్ని భూ సమస్యలు ఉన్నాయని, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పుష్పలత లి/నీ బాలరాజు ఇంటికి వెళ్లి గ్రామంలో ఎన్ని ఏళ్ల నుంచి ఉంటున్నారు, అందరూ కలిసిమెలిసి ఉంటున్నారా, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని సూచించారు. వారింట్లో మంచినీరు తాగారు. తదనంతరం గ్రామంలోని వీధుల్లో తిరిగారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా సిసి డ్రైన్ నిర్మించాలని ఎంపీడీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ ప్లాన్ చూసి ఎవరెవరు రోడ్డును ఆక్రమించుకున్నారు చూసుకుని సర్వే చేసి తొలగించాలని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. ఆ తర్వాత గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ శారద, ఎంపిటిసి శ్రీదేవి, ఎంపీపీ పూజారి గంగాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, డివిఎంసి మెంబర్లు ఇమామ్, ఎల్లన్న, తహసిల్దార్ శేషారెడ్డి, ఎంపీడీవో వాసుదేవ రెడ్డి, వీఆర్వో వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్
పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు




# టార్గెట్ గొట్టిపాటి..

ఒంగోలు, ఏప్రిల్ 30, వైయస్సార్ కాంగ్రెస్ అధినేత ప్రకాశం జిల్లాపై దృష్టి పెట్టారు. ప్రధానంగా అద్దంకి నియోజకవర్గం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అక్కడ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు. సమర్ధుడైన నాయకుడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తేవాలని చూస్తున్నారు. 2029 ఎన్నికల్లో గొట్టిపాటి రవికుమార్ ను ఓడించే నేతను తేవాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్. ఈ క్రమంలో సీనియర్ నేత కరణం బలరామకృష్ణమూర్తి సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఎలాగైనా 2029లో అసెంబ్లీలో గొట్టిపాటి రవికుమార్ అడుగుపెట్టకూడదు అన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్.అద్దంకి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కరణం బలరాం. ఆ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర చాటుకుంటూ వచ్చారు. కానీ గొట్టిపాటి రవికుమార్ కు బ్రేక్ వేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రవికుమార్ వరుసగా ఐదు సార్లు గెలుస్తూ వచ్చారు. అద్దంకిలో అయితే నాలుగు సార్లు వరుస విజయంతో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అక్కడ రాజకీయాలను శాసిస్తున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొరకరాని



కొయ్యగా మారిపోయారు. అందుకే రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.2004లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు గొట్టిపాటి రవికుమార్ తొలిసారిగా మార్టూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009 పునర్విభజనతో మార్టూరు అద్దంకిగా మారింది. దీంతో గొట్టిపాటి రవికుమార్ అద్దంకికి మారాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కరణం బలరాం పై పోటీ చేసి గెలిచారు రవికుమార్. 2014 ఎన్నికల నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు రవి కుమార్. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తర్వాత తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మూడోసారి అద్దంకి నుంచి పోటీ చేసి గెలిచారు. ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. మంత్రిగా ఎన్నికయ్యారు.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హనీమిరెడ్డినిబరిలో దించారు జగన్మోహన్ రెడ్డి. ఈయన వైవి సుబ్బారెడ్డి కి సన్నిహితుడు. అయితే ఓటమి తర్వాత హనీమిరెడ్డి నియోజకవర్గంలో కనిపించడం లేదు. దీంతో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే నాయకుడు లేకుండా పోయారు. అందుకే ఇప్పుడు సమర్థవంతుడైన నేత కోసం జగన్మోహన్ రెడ్డి అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలోనే కరణం బలరామకృష్ణకు కబురు చేశారు. అద్దంకి నియోజకవర్గ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మొన్నటి ఎన్నికల్లో చీరాల నుంచి కరణం బలరాం కుమారుడు వెంకటేష్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే కరణం బలరాం టిడిపిలోకి వెళ్ళిపోతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జగన్మోహన్ రెడ్డి పిలిచి బలరాం తో మాట్లాడినట్లు తెలుస్తోంది. త్వరలో అద్దంకి బాధ్యతలు బలరామకృష్ణకు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది.

# ఏం ఎల్ హెచ్ పీ ల ఆందోళన


## మూతపడిన విలేజ్ హెల్త్ క్లినిక్ లు

చాగలమర్రి,ఇన్సెంటివ్ ఇవ్వడం లేదని, వేత నాలు పెంచాలని, పని ఒత్తిడి ఎక్కువైం దని ఎంఎల్ హెచ్పీలు ఏప్రిల్ 17 వ తేదీ నుంచి చాగలమర్రి లో ఆందోళన చేపట్టారు. అప్పటి నుంచి ఆరోగ్య మందిర్లకు తాళం పడింది. ఒక్కో కేంద్రంలో నిత్యం 25-30 ఓపీ ఉంటుంది. గ్రామాల్లో దీర్ఘ కాలిక రోగాలతో బాధపడుతున్నవారు, వ్యాధినిరోధక టీకాలు, చిన్నపాటి జ్వరం బారినపడిన వారు సేవలు పొందుతు న్నారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స చేసి అవసరమైతే సమీపంలోని సీహెచ్సీలకు రెఫర్ చేస్తుంటారు.శెట్టివీడు లో మూతపడిన ఆరోగ్య మందిర్‌ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎక్కడాఎంఎల్‌ఎచ్పీల ధర్నా నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా సచివాలయ ఏఎన్ఎంలు వారి స్థానంలో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించింది. హెల్త్ క్లినిక్లలో ఎంఎలొహెచ్పీల స్థానంలో ఏఎన్ ఎంలు పనిచేయాలి అంటున్నారు తప్ప ఇంతవరకు ఒక్క ఉత్తర్వు ఇవ్వలేదు. దీంతో సచివాలయ ఏఎన్ ఎంలు విలేజ్ హెల్త్ క్లినిక్లతో సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. దీన్ని జిల్లా అధికారులు పట్టించు కోవడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసే వలు అందక పల్లె ప్రజలు అవస్థలు పడుతున్నారు.15 రోజులుగా సేవలు బంద్11 కేంద్రాలు .. 14 రకాల సేవలుపల్లె ప్రజలకు ప్రాథ మిక వైద్య సేవలు అందిం చడానికి గతంలో ఆరోగ్య ఉపకేంద్రాలు ఉండేవి. వాటి స్థానంలో కేంద్రం నాలుగేళ్ల కిందట ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్)లను తీసుకొచ్చింది. 3-4 వేల జనాభాకు ఒకటి చొప్పున ఉమ్మడి కర్నూలు జిల్లాలో 797 వరకు ఏర్పాటు చేశారు.ఒక్కో కేంద్రంలో బీఎస్సీ నర్సింగ్ చదివిన వారిని మల్టీలెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్ హెచ్పీ)గా నియమించింది. వీరి సమక్షంలో ఒక్కో కేంద్రంలో 14 రకాల వైద్య సేవలు అందజేయాలి. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు వీరికి సహకారం అందిస్తుం టారు.పల్లెల్లో వైద్య సేవలు ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చే వరకు నిరసన కొనసాగిస్తామని చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేసే పదకొండు మంది కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ లు తెలియజేయడం జరిగింది.

# ఈ తరానికి ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

-నేడు ఆయన జయంతి

పుచ్చలపల్లి సుందరయ్య ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు.పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్యకుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగలింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.1952 లో సుందరయ్య




మద్రాసు నియోజక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యాడు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యాడు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగాడు. మళ్ళీ కొంత కాలం విరామం తరువాత 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు శాసన సభ సభ్యునిగా ఉన్నాడు. తను మరణించే సమయానికి సుందరయ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సాధారణ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అక్షయ తృతీయ వేడుకలు

## గంధ లేపనంతో బృందావనాలు అలంకరణ

మంత్రాలయం(విజయ సారథి):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అక్షయ తృతీయ వేడుకలు శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అక్షయ తృతీయ పురస్కరించుకొని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి



అర్చకులు వేకువజామునే సుప్రభాత సేవతో మొదలుకొని నిర్మాల్యం క్షీరాభిషేకం ఫల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నెల రోజుల నుండి శ్రీ మఠంలో సిద్ధం చేసిన గంధంతో మూల బృందావనాన్ని అలాగే ఇతర శిష్య బృందావనాలకు కూడా చందనంతో అలంకరించారు. అలాగే గ్రామ దేవత శ్రీ మాంచాలమ్మ దేవికి విశేష ఫల పంచామృత అభిషేకాలు సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి కూడా గంధ లేపనంతో అలంకరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ మాంచాలమ్మ దేవికి, అలాగే గురువు రాయల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు. అక్షయ తృతీయ కావడంతో గ్రామ దేవత శ్రీ మాంచాలమ్మ దేవిని అలాగే గురువు రాయుల బృందావనాన్ని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్ వెంకటేష్ జోషి, పి ఆర్ ఓ ఐపీ నరసింహామూర్తి, సహాయ పీఆర్ఓ వ్యాసరాజస్వామి, శ్రీ మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాల కల్పనకు యూసీఐఎల్ విరాళం

## ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా రూ53.67 లక్షల చెక్ అందజేత

## సంస్థ ప్రతినిధులను అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప(విజయ సారథి):యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాలు కల్పన, పరికరాల కొనుగోలు కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)నిధుల కింద రూ. 53.67 లక్షల విరాళ చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి అందజేశారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) డైరెక్టర్ (టెక్నికల్) మనోజ్ కుమార్, జనరల్ మేనేజర్ (మిల్ ) సుమన్ సర్కార్ యు.సి.ఐ ఎల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను కలసి చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు అందజేసిన నిధులతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రిమ్స్ లో ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్స్, ఓబీజీ గైనిక్ ఇఎన్టి, రేడియాలజీ అనిస్థిసియా డిపార్ట్మెంట్స్ లలో పరికరాల కొనుగోలుకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. చెక్కు అందజేసిన వారిలో యూసీఐఎల్ సిఎస్ఆర్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, జియాలజిస్ట్ సురేంద్ర విజయ్ కుమార్, మేనేజర్ పీకే నాయక్ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

# హిమక్రిములు పంపిణీ

తిరుపతి(విజయ సారథి):అఖిల భారతీయ క్షత్రియ మహాసభ 1897 తమిళనాడు మహిళా అధ్యక్షురాలు చమ్మర్తి శోభా రాజు మనవడు అర్జున రాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా పుత్తూరు నగరంలో పలు ప్రాంతాల్లో హిమ క్రిములు పంపిణీ చేశారు. ఆ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు, ప్రధాన కార్యదర్శి కోనేటి రవిరాజు, కోశాధికారి శివకుమార్ రాజు, తిరుపతి జిల్లా అధ్యక్షులు జి.రామచంద్రరాజు, రాయలసీమ ఏరియా ప్రధాన కార్యదర్శి సుందరకుమార్ రాజు కోశాధికారి సుకుమార్రాజు, యూత్ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రబాబు తదితరులు పుత్తూరు పట్టణంలోని హిమజా స్కూల్ ప్రాంగణం, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా లలో ప్రయాణికులకు స్థానికులకు ఐస్ క్రీములను ఉచితంగా పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ వేడిమికి తట్టుకునేందుకు ప్రయాణికులకు స్థానికులకు ఉచితంగా 500 పైగా ఐస్ క్రీములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సురేష్ బాబు రాజు, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




కర్నూలు(విజయ సారథి):సమాజంలో కుల,వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి, సమసమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వీరశైవ, జంగమ సంఘాల నాయకులుపూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు తన వచన సాహిత్యంతో, అభ్యుదయ భావాలతో, ప్రజలందరినీ కుల మతాలకతీతంగా ఏకం చేసిన మహనీయుడు అని కొనియాడారు. 12 వ శతాబ్దం లో కర్ణాటక లో జన్మించిన బసవేశ్వరునికి ఆ రోజుల్లోనే మనుషులంతా ఒక్కటే, అందరూ సమానం అనే ఆలోచనలు ఉండడం చాలా గొప్ప విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు.. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి సమ సమాజం వైపు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న స్థాయి ఉద్యోగిగా చేరి గొప్ప గొప్ప పదవులను పొంది ఖ్యాతి చెందాడని తెలిపారు.. ప్రతిరోజు దాదాపు రెండు లక్షల మందికి భోజనం పెట్టి తర్వాత భోజనం చేసేవారని, తన ఉపదేశాలతో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, సౌత్ ఇండియాలోనే ఒక దేవునిగా పూజించబడు తున్నారన్నారు. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డా. వేణుగోపాల్, వీరశైవ ఐక్య సంఘం అధ్యక్షులు ఏజి.మల్లికార్జునప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, సంఘ సభ్యులు విశ్వేశ్వరయ్య, శివరాజ్, యాగంటయ్య, శెట్టి వీర శేఖరప్ప, యాగంటి ఈశ్వర్, మల్లికార్జునయ్య, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బసవ జయంతి వేడుకలు



మంత్రాలయం(విజయ సారథి):నియోజకవర్గం కేంద్రమైన మంత్రాలయంలో జంగమ మహేశ్వర్లు,వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పాత ఊరిలో కొలువైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో బసవ జయంతి వేడుకలను పురస్కరించుకొని జంగమ మహేశ్వర్లు,వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం పంచామృతాభిషేకం,మహా రుద్రాభిషేకం నిర్వహించి మహా మంగళహారతులు ఇచ్చారు. జంగమ మహేశ్వరులు, వీరశైవ లింగాయతుల ఆరాధ్య దైవమైన విశ్వ గురువు బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంలో ఉంచి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మహిళలు, చిన్నారులు కళసములతో రాగా,మంగళ వాయిద్యాలు,డప్పు వాయిద్యాలు నడుమ యువకులు నంది కోలాటాలతో పురవీధుల గుండా వైభవంగా ఊరేగించారు .అయోధ్య రామయ్య కూడలి,రాఘవేంద్ర కూడలి మీదుగా పురవీధుల గుండా వైభవంగా ఊరేగిస్తూ రామలింగేశ్వర స్వామి ఆలయం చేరుకున్నారు .అనంతరం రామలింగేశ్వర స్వామికి మహా మంగళ హారతులు సమర్పించారు. అనంతరం భక్తులకి నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మూలింటి చంద్రశేఖర్ గౌడ్, ఆడిటర్ శంకర స్వామి,ఉపసర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఈనాడు విలేఖర శ్రీధర్ స్వామి,పాండు ,గాజుల పరమేష్ గౌడ్, మెడికల్ కోటేశ్వర స్వామి,ఎల్ మల్లికార్జున గౌడ్ వీరేష్ ఓం నమశివాయ,బండి మల్లీ, ఎల్లాలింగస్వామి,టెంకాయల బసవరాజు గౌడు,బిచ్చులి రమేష్ గౌడు,జంగమ మహేశ్వరులు వీర శైవ లింగాయితులు అధిక సంఖ్యలో పాల్గొని బసవ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో ఎస్సై శివాంజల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


# జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలి

## మోడల్ సోలార్ విలేజ్ గా గుర్తించిన 7 గ్రామాల్లో సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టలేషన్ లో పురోగతి తీసుకొని రావాలి

## స్వయం సహాయక సంఘాల మహిళలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం అమలు పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 87 వేల 477 మంది రిజిస్టర్ అయ్యారని, ఎస్సీ, ఎస్టీ కింద 81 వేల 390 మంది ఇతరులు 6 వేల 87 మంది రిజిస్టర్ అయ్యారన్నారు. ఏపీఈఆర్సి నుండి ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అప్రూవల్ వచ్చిన వెంటనే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు. ఇతరులకు సంబంధించి కేవలం 442 మాత్రమే చేశారని వాటిలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు. మోడల్ సోలార్ గ్రామాల కింద నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 6 గ్రామ పంచాయతీలను, సిఎం హామీ కింద పుచ్చకాయలమాడ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. సంబంధిత మోడల్ సోలార్ గ్రామాలలో రిజిస్ట్రేషన్ లు మాత్రమే చేస్తున్నారని,వాటిని తదుపరి దశకి తీసుకొని వెళ్లడంలో మాత్రం పురోగతి లేదన్నారు. మోడల్ సోలార్ గ్రామాలలో 100 ఇళ్లకు అయినా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది, ఏఈ లు ఇంటి ఇంటికి వెళ్లి ఈ విషయం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి ఈ అంశం పై వారికి అవగాహన కల్పించాలన్నారు. వారికి రుణాలు ఇప్పించి ఇన్స్టాల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష 40 వేల రూపాయల విలువ చేసే 2 కిలో వాట్స్ సోలార్ ప్యానెల్ కొని ఇన్స్టాల్ చేసుకుంటే, 60 వేలు సబ్సిడీ వస్తుందన్నారు 20 ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకోవచ్చు అనే వివరాలకు వారికి తెలియచేసి వారు సోలార్ ప్యానెల్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి ని ఆదేశించారు.. ఈ అంశంపై కరపత్రాలు ముద్రించి, గ్రామాల్లో ఉండే ఇళ్లలో పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఒక డ్రైవ్ మోడ్ లో ప్రభుత్వ ఉద్యోగస్తుల ఇళ్లలో కూడా సోలార్



ప్యానెల్ లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కుసుమ్ కి సంబంధించి మే 8వ తేదీన టెండర్ పనులు పూర్తి అవ్వగానే వాటిని ఏ విధంగా ఇన్స్టాల్ చేయాలనే యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ ఓబులేసు, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, మెప్మా పీడీ నాగశివ లీల, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిపై వాకర్స్ వార్...!

## డిస్ట్రిక్ట్ 302 క్యాబినెట్ మీట్ లో మతోన్మాదం పై నిరసన

## అశ్రు నివాళి అర్పించిన వాకర్స్

## అసోసియేషన్ల బలోపేతానికి కృషి




తిరుపతి(విజయ సారథి):మానవత్వం లేని పాక్ మతోన్మాద ఉగ్రవాదం పై డిస్ట్రిక్ట్ 302 వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ మీట్ లో వాకర్స్ సభ్యులు వార్ ప్రకటించారు. మంగళవారం తిరుపతి జిల్లా పుత్తూరు లోని వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వాకర్స్ గవర్నర్ ఆర్ మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు ఆధ్వర్యంలో క్యాబినెట్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా కాశ్మీర్ ఘటనకు అశ్రు నివాళి అర్పించి, పాక్ ఉగ్రవాద మతోన్మాదం పై నిరసన వ్యక్తం చేశారు. కాశ్మీర్ ప్రహల్గాంలో పర్యాటకులను పాక్ ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. డిస్టిక్ 302 ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అన్ని వాకర్స్ అసోసియేషన్ లో సకాలంలో ఎన్నికలు నిర్వహించి, ఇంటర్నేషనల్ వాకర్స్ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సకాలంలో సభ్యత్వాలు పూర్తిచేసి, వాకర్స్ క్లబ్ బైలాస్ ప్రకారం ప్రతి సభ్యుడు వ్యవహరించాలన్నారు. నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత వాకర్స్ గవర్నర్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకుల సమక్షంలో బాధ్యతలు తీసుకోవాలన్నారు. జూన్ నెల 29న జరగనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశాన్ని దిగ్విజయం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సుదీర్ఘనీగా చర్చించారు. తిరుపతిలో జరగనున్న వాకర్స్ మీట్లో అన్ని వాకర్స్ అసోసియేషన్లు, క్లబ్బులు భాగస్వామ్యమై ఐకమత్యంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ రావెళ్ల మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, వాకర్స్ క్లబ్ నేతలు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, చల్లా ముని కృష్ణయ్య, కృష్ణంరాజు, కేఎల్ మూర్తి,రామచంద్ర రాజు, వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సుకుమార్ రాజు, సభ్యులు చంద్రమోహన్, నిరంజన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విజయవాడ/కంకిపాడు(విజయసారథి ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. కృష్ణా జిల్లా కంకిపాడులోని ఆయానా కన్వెన్షన్ లో జరిగిన ఈ వివాహ మహోత్సవ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. రేవంత్ రెడ్డి రాకను పురస్కరించుకుని మంత్రి లోకేష్, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మంత్రి నారా లోకేష్ నూతన వధూవరులు నిహార్, శ్రీ సాయి నర్మదలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి పెట్టుబడుదారులకు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఏప్రిల్ 21: జిల్లాలో టూరిజం ప్రాంతాలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానంలో అభివృద్ధి చేసేందుకు పెట్టుబడుదారులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేడొక ప్రకటనలో తెలిపారు.. జిల్లాలో ఆదోని రామజల చెరువు, గాజులదిన్నె దామోదరం సంజీవయ్య సాగర్ ప్రాజెక్ట్,తుగ్గలి మండలం, ఎర్రగుడి గ్రామం వద్ద అశోకుని శిలాశాసనాలు, ఆదోని మండలంలోని బనవాసి గ్రామం, పెద్దతుంబళం జైన్ దేవాలయం, కల్లూరు మండలం లక్ష్మీపురం వద్ద ఉన్న శ్రీ లక్ష్మి జగన్నాథగట్టు, ఓర్వకల్లు రాక్ గార్డెన్, గార్గేయపురం చెరువు ప్రాంతాలను పర్యాటక పరంగా రెస్టారెంట్లు, రిసార్ట్స్, పార్క్ లు తదితర నిర్మాణాలను అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు..

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com